

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

చిత్తూరు తిరుపతి

సోమవారం 6 అక్టోబర్ 2025





## నేడు కలెక్టరేట్‌లో పీజీఆర్ఎస్ నిర్వహణ

- ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి
- జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

2లో..



సరైన అభ్యర్థిని గుర్తించని అధికార పార్టీ నాయకత్వం..

# బోయకొండ ఆలయ చైర్మన్‌గా

కష్టపడని నూతన వ్యక్తికి పాలకమండలి చైర్మన్ అవకాశమా!..

గతంలో కర్ణాటక భక్తుల నుంచి విరాళాలు సొంత ఖాతాకు మళ్లించిన కేసులోని వ్యక్తికి మళ్లీ చైర్మన్ అవకాశంపై విమర్శలు..




కేవలం చైర్మన్ కుర్చీ కోసం పార్టీలు మారిన వ్యక్తికి మరోసారి చైర్మన్ అవకాశం ఇస్తే హాస్యాస్పదమే..!

# కుటుంబ పాలనకు చరమగీతం?

**చిత్తూర్‌బ్యూరో, మేజర్‌న్యూస్:** దేశవ్యాప్తంగా ప్రఖ్యాతి గాంచిన సత్తి స్వరూపిణిల ఆలయాలలో రెండవ శక్తి పుణ్యక్షేత్రంగా భక్తుల పాలిటి కొంగు బంగారంగా విరాజిల్లుతున్న శ్రీ బోయకొండ గంగమ్మ ఆలయ చైర్మన్ పదవి ఒకే కుటుంబానికి వారసత్వంగా విచ్చేసినట్ల అనే భావనలో భక్తులు అంటున్నారు.. ఒక ప్రధాన కుటుంబం నుండి గతంలో కాంగ్రెస్ నుంచి రెండు మార్లు ఇద్దరు చైర్మన్ గా పద వులు అనుభవించి మరల ఆలయ చైర్మన్ కోసమే కాంగ్రెస్ నుంచి టిడిపిలో చేరిన వ్యక్తులకు మరో మారు చైర్మన్ పదవి ఇవ్వడం ఏమాత్రం న్యాయం కాదని అమ్మ వారి భక్తులు అభిప్రాయ పడుతున్నారు.

2 లో..

గతంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో చైర్మన్ గా ఉన్న ఓ వ్యక్తి కర్ణాటక భక్తుల నుంచి విరాళాలు వసూలు చేసి సొంత ఖాతాలో జమ చేసుకున్నారని కేసుల్లో ఉన్న వ్యక్తులు మళ్లీ చైర్మన్ పదవి కోసం పైరవీలు సాగిస్తున్నట్లు తెలుస్తోంది. కూటమి ప్రభుత్వంలోని తెలుగుదేశం పార్టీకి చెందిన వ్యక్తి అమ్మవారి సేవ కోసం ఆలయ అభివృద్ధికి కృషి చేసే వ్యక్తిని బోయకొండ గంగమ్మలయ చైర్మన్ పదవి వరించాలని అమ్మవారి భక్తులు కోరుకుంటున్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వంలో వరుసగా చైర్మన్ వంశపారంపర్యమైనట్లు పదవులు అనుభవించి తిరిగి తెలుగుదేశం కు వలస వచ్చి మూడవ పర్యాయం కూడా ముచ్చటగా బోయకొండ చైర్మన్ కోసం పదవి కోసం కొందరు పైరవీలు సాగిస్తున్నారు.

4లో..



నారావారిపల్లి సీఎం పర్యటన సందర్భంగా భద్రత ఏర్పాట్లను పరిశీలించిన ఎస్పీ, జేసీ

5 లో

## రేపు నారావారిపల్లెకి రానున్న సీఎం చంద్రబాబు



## పారిశుద్ధ్య పనుల అమలులో నో కాంప్రమైజ్..

నగరపాలక సంస్థ కమిషనర్ నరసింహ ప్రసాద్..

స్వర్ణ నగరపాలక సంస్థ దిశగా చిత్తూరు కార్పొరేషన్

కార్పొరేషన్ పరిధిలో 250 కోట్ల అభివృద్ధికి ప్రభుత్వానికి నివేదిక

ప్రతి అభివృద్ధి పనులలో చిత్తూరు శాసనసభ్యులు

## గురజాల జగన్మోహన్ ప్రత్యేక కృషి

**చిత్తూరుబ్యూరో, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అదేవిధంగా చిత్తూరు అభివృద్ధికి రూపశిల్పి చిత్తూర్ శాసనసభ్యులు గురజాల జగన్మోహన్ లు ఆశించిన మేరకు రాష్ట్రంలోని చిత్తూరు నగర పాలక సంస్థను అభివృద్ధిలో రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలిపేందుకు కృషి చేస్తున్నామని చిత్తూరు నగరపాలక సంస్థ కమిషనర్ నరసింహ ప్రసాద్ పేర్కొన్నారు. చిత్తూరు నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత గురజాల జగన్మోహన్ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ప్రత్యేక చొరవతో చిత్తూరు నగరపాలక సంస్థ పరిధిలోని 50 డివిజన్లో ప్రభుత్వం ఆదేశించిన ప్రజాభివృద్ధి ,సంక్షేమ కార్యక్రమాలను పకడ్బందీగా అమలు చేస్తున్నామని తెలిపారు. కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల ప్రత్యేక ఆదేశాల మేరకు నగరపాలక సంస్థ పరిధిలో జరుగుతున్నటువంటి పారిశుద్ధ్య పనులలో ఎలాంటి నిర్లక్ష్యానికి అవకాశం లేకుండా ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని అన్నారు.

మిగతా 5లో..

## పంచాయతీ నిధులు అక్రమబిల్లులకు అక్షయ పాత్ర

- ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన చెత్త బండ్లు కొనుగోలు అవినీతి
- పావలా పనులకు పది రూపాయలు నకిలీ బిల్లులు
- పాలకమండలి ప్రశ్నలకు డి.పి.ఓ అధికారి పేరుతో కార్యదర్శి బెదిరింపులు..
- కార్యదర్శి, తెలుగు తమ్ముడి చేతిలో సర్పంచ్ కీలుబొమ్మలా మారారంటూ విమర్శ.



# బోయకొండ ఆలయ చైర్మన్‌గా కుటుంబ పాలనకు చరమగీతం?

మొదటిపేజీ తరువాయి

పార్టీ కోసం నిరంతరం కష్టపడి పుంగనూరు నియోజకవర్గంలో పార్టీని బలోపేతం చేసిన తెలుగుదేశం చెందిన చౌడేపల్లి నాయకునికి అవకాశం ఇస్తే బాగుంటుందని భక్తులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. మంత్రి నారా లోకేష్ సైతం పార్టీ భవిష్యత్తు కోసం యువకులను ప్రోత్సహించాలని కొత్తవారికి ప్రాధాన్యత కల్పించాలని ఒకరికి రెండు పర్యాయాలు పదవులు ఉండకూడదని కొత్త నిబంధన తీసుకువచ్చారు. అయితే నారా లోకేష్ మాట ప్రకారం అయితే కొత్తవారికి అవకాశం వచ్చే అవకాశం మెండుగా ఉన్నాయి. కాగా కాంగ్రెస్ లో చైర్మన్ గా పదవులు అనుభవించిన వారికి మరోసారి పదవి ఇస్తారు అనే అభిప్రాయానికి చమర గీతం పాడే అవకాశం మెండుగా కనిపిస్తోంది. అయితే ఉన్న నాయకత్వానికి మేమేదో పార్టీని ఉద్ధరించామని తాము లేకుంటే తెలుగుదేశం పార్టీకి కనీసం ఈ ఓట్లు కూడా వచ్చేది కాదని తామే అన్నీ ఉండి చేశామని అధిష్టానం వద్ద మాయమాటలు చెబుతూ చైర్మన్ కుర్చీ కోసం ఆరాటపడుతున్న వారిని చూస్తే హాస్యాస్పదంగా మారింది. అయితే పుంగనూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ పరువు కాపాడి, నియోజకవర్గంలోనే వెయ్యి ఓట్లు మెజార్టీ సాధించింది కేవలం చౌడేపల్లి మండలం మాత్రమే అందుకు కారణం మండల అధ్యక్షుడు గొడవలకు పోయి జైల్లో కూర్చుంటే. గడపగడపకు మూడు మార్లు కార్యకర్తల్లో ఉత్సాహం నింపి వారి కి మనో ధైర్యం కల్పించి 1000 ఓట్లు సాధించడంలో ప్రధాన పాత్ర పోషించే వ్యక్తులకు బోయకొండ గంగమ్మ చైర్మన్ పదవి ఇస్తే వారు పడిన కష్టానికి పార్టీ గుర్తించినట్లు అవుతుందని కార్యకర్తల అభిప్రాయం. నియోజకవర్గంలో తెలుగుదేశం కార్యకర్తల్లో గుండె ధైర్యాన్ని నింపి మెజార్టీ దిశగా తీసుకుపోయిన చౌడేపల్లికి చెందిన నాయకులకు బోయకొండ గంగమ్మ చైర్మన్ పదవి ఇవ్వడం అన్ని విధాలా శ్రేయస్కరం అసలు పార్టీకే పని చేయని కాంగ్రెస్ ప్రభుత్వంలో రెండు మార్లు చైర్మన్ గా పదవులు అనుభవించి తెలుగుదేశంకు వలస వచ్చి మళ్లీ నాకు చైర్మన్ పదవి అనే వాళ్లకి ఇవ్వాలా..మంత్రి నారా లోకేష్ గారు చెప్పినట్లు కష్టపడ్డ వారికి కొత్త వారిని ప్రోత్సహించి పార్టీని పటిష్టత చేయడం ముఖ్యమా.. అధిష్టానం నిర్ణయించుకోవలసి ఉంది.

## శ్రీకాళహస్తి హజ్రత్ జంలేషా పీర్ వాలి దర్గాను దర్శించుకున్న సినీ నటుడు సుమన్



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం హజ్రత్ జుంలేషా పీర్ దర్గాను సినీ నటుడు సుమన్ దర్శించుకున్నారు. దర్గా ఉరుసు కమిటీ సభ్యులు వారిని సాదర స్వాగతం పలికి ప్రత్యేక జుంలేషబాబా దర్శనం ఏర్పాట్లు నిర్వహించి, ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు, అనంతరం జుంలేషబాబాకు శేషవస్త్రం సమర్పించారు, అనంతరం దర్గాకు విచ్చేసిన ప్రముఖులకు దర్గా పీఠాధిపతి, ఉరుసు కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించి జుంలేషబాబా వారి ప్రసాదాలు అందజేశారు, హజరత్ జుంలేషావాలి పీర్ దర్గా ప్రాముఖ్యత గురించి ప్రముఖులకు వివరించారు. ఈ కార్యక్రమంలో దర్గా పీఠాధిపది సయ్యద్ అహ్మద్, దర్గా నిర్వాహకులు సయ్యద్ బాబా ఫరీద్, దర్గా ఉరుసు కమిటీ ప్రెసిడెంట్ ఓరుగంటి నాగేశ్వరరావు, న్యాయవాదులు గుమ్మల్ల రాజేశ్వరరావు, గరికిపాటి రమేష్ బాబు, ముస్లిం మైనార్టీ నాయకులు షాకిర్ అలీ, కన్వీనర్, జమ్రుద్ బాదుషా తదితరులు పాల్గొన్నారు.

## నేడు కలెక్టరేట్‌లో పీజీఆర్ఎస్ నిర్వహణ

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్ న్యూస్:** జిల్లా కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో సోమవారం ఉదయం 9 .30గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు.ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంతో పాటు మండల,డివిజనల్ స్థాయిలో కూడా నిర్వహిస్తామని కలెక్టర్ అన్నారు.అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్ వెబ్సైట్ నందు కూడా వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చునని, అలాగే వారి యొక్క అర్జీల నమోదు నమోదైన అర్జీల గురించి వాటి యొక్క స్థితి దానికి సంబంధించి ఇన్ఫర్మేషన్ తెలుసుకోవాలి అన్నప్పుడు 1100 కి నేరుగా కాల్ చేయవచ్చని కలెక్టర్ ఓ ప్రకటనలో తెలిపారు.

## శ్రీకాళహస్తి హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం హెల్పింగ్ హాం డ్స్ ఆధ్వర్యంలో నిరుపేద వృద్ధులు, వికలాంగులకు నిత్యవసరాలు అందించే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బొజ్జల బృంద మ్మ హాజరయ్యారు. ఈ సందర్భంగా బొజ్జల బృందమ్మ మాట్లాడుతూ హెల్పింగ్ హాండ్స్ సంస్థ ద్వారా పేద వృద్ధులకు వికలాంగులకు సహాయం చేస్తున్న మునీర్ కి ముందుగా అభినందనలు తెలిపారు, మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని దానికి నా వంతు సహాయం చేస్తానని తెలిపారు.

## వరాలమ్మ మృతదేహానికి నివాళి అర్పించిన సింగిల్ విండో అధ్యక్షులు



**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** కార్వేటినగరం మండలం ఈదువారి పల్లి అరుంధతి వాడ చెందిన వరలమ్మ ట60ఊ అనారోగ్య కారణంగ మరణించారు. వారి మృత దేహనికి పూలమాల వేసి నివాళులు అర్పించిన సింగల్ విండో చైర్మన్ జనార్ధన్ రాజు, పార్టీ ప్రెసిడెంట్ చంగల్రాయ యాదవ్, కుప్పయ్య, చల్లయ్య, మురగయ్య, ఆనందయ్య, మునికృష్ణయ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వినాయక స్వామి కుంభాభిషేకంలో దేవస్థానం మాజీ చైర్మన్



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం ఎస్.డి.కె. నగర్ నాగాలమ్మ వీధిలో శ్రీ శ్రీ శ్రీ వారి సిద్ధి వినాయక స్వామి విగ్రహ ప్రతిష్ట, కుంభాభిషేకం కార్యక్రమంలో శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు స్వాగతం పలికి అనంతరం ప్రత్యేక హెూమం పాల్గొని పూర్ణాహుతి సమర్పిం చారు. అనంతరం స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శేష వస్త్రంతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్ర మంలో వరసిద్ధి వినాయక స్వామి ఆలయ కమిటీ సభ్యులు బాలశెట్టి నరసింహులు, వేలు, అమరానద్, చితాంజీవి, రజనీకుమార్,మాధవ, వెంకటేష్, రామనయా, మోహంకుమార్, బాలా, చిరంజీవి, భాస్కర్, మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి నేత గృహప్రవేశంలో మాజీ ఎమ్మెల్యే బియ్యపు



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొమ్మిందల సద్గుణ యాదవ్ నూతన గృహప్రవేశం మహెూత్సవం జరిగింది. ఈ సందర్భంగా మాజీ శాసన సభ్యుల బియ్యపు మధుసూదన్ రెడ్డి, దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు హాజరయ్యారు. అనంతరం నూతన ఇంటి యజమానులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్నా రాయల్, ఉత్తరాజి శరవణ కుమార్, జీవీకే రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## చెంచు రామయ్యకు శ్రద్ధాంజలి ఘటిస్తున్న మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్ :** శ్రీకాళహస్తి పట్టణం కొత్తపేట శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మాజీ ప్రత్యేక ఆహ్వానిత సభ్యుడు బారు పవన్ కుమార్ తండ్రి చెంచు మునెయ్య అనారోగ్యంతో మరణించారు. వారి పార్థివ దేహానికి శ్రీకాళహస్తి మాజీ శాసన సభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి, శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యున్ని పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలియచేశారు. ఈ కార్యక్రమంలో బాల్ శెట్టి విజయ్, శ్రీవారి సురేష్, ఉత్తరాది శరవణ కుమార్, కంట ఉదయ్ కుమార్, పులి రామచంద్ర, సాధన మున్నా రాయల్, బుల్లెట్ శ్రీవారి సురేష్, ఉత్తరాది శరవణ కుమార్, కంట ఉదయ్ కుమార్, పులి రామచంద్ర, సాధన మున్నా రాయల్, బుల్లెట్ జయశ్యామ, ప్రకాశం పంతులు, జీవికే రెడ్డి,సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనులు ఎలక్షన్ ప్రచారాలకు మాత్రమే పరిమితమా

# నామినేటెడ్ పదవులకు అనర్హులమా.. ఇదెక్కడి న్యాయం

### - గిరిజన నేత ఎం సుబ్బయ్య



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గంలో గిరిజనలు 22 వేలు మంది ఓటర్లు ఉన్నారు, దాంట్లో ముఖ్యంగా యానాదులు ఎక్కువ మొత్తంలో ఉన్నారు. 2019 నుంచి 2024 దాకా అత్యుత్సాహంతో గిరిజనులు ఏకధాటిగా వైసిపి రాక్షసులతో పోరాడి జైలుకు పోయి కేసులు పెట్టించుకుని, దెబ్బలు పోలీసులు దగ్గర తిని మరి కుటుంబాలను వదిలి జైల్లో కూర్చుని ఉన్నారు. మా గిరిజనులు తెలుగు దేశం పార్టీ విజయానికి కృషి చేయడం జరిగింది, తెలుగుదేశం పార్టీ బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి విజయానికి బ్రహ్మాండంగా గిరిజనులు వాడవాడలా తిరిగి వైసిపి మీద పోరాబాట బట్టి తెలుగుదేశం పార్టీ ఎన్డీఏ కూటమి అభ్యర్థి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి విజయానికి గిరిజనులు అందించారు. గిరిజనులకు నామినేట్ పదవులు దక్కలేదు దీనికి నిదర్శనం శ్రీకాళహస్తి దేవస్థానంలో పాలకమండలి పదవి ఎవరికి దక్కలేదు, శ్రీకాళహస్తి పట్టణ కో-ఆపరేటివ్ బ్యాంక్ మెంబర్లలో గిరిజనులకు చోటు లేదు, మార్కెట్ యార్డ్ కమిటీలలో మెంబర్లలో ఎస్టీలకి చోటు లేదు, గిరిజనులు దేనికి పనికిరారా ఎలక్షన్ కు మాత్రమే పనికొస్తారా అని గిరిజన సంఘం నేత ఎం సుబ్బయ్య ఒక ప్రకటనలో తెలిపారు. వాస్తవాలు పరిశీలించి శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి గిరిజనులకు న్యాయం చేయాలని కోరారు.

## ఉన్నం చెంచు చరణ్‌సాయి పంచ కట్టు వేడుకలో
# వైసీపీ నేతలు భూమన, బియ్యపు, అంజూరు



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉన్నం వాసుదేవ నాయుడు, తొట్టంబేడు మండల ఎంపీపీ ఉన్నం నిర్మలమ్మ కుమారుడు ఉన్నం చెంచు చరణ్ సాయి పంచ కట్టు వేడుకలు సందర్భంగా మంగళ స్థానాలు, నలుగు కార్యక్రమాలు అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు భూమన కరుణాకర్ రెడ్డి. శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి, శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు. ముఖ్య అతిథులుగా హాజరై, ఉన్నం చెంచు చరణ్ సాయి ఆశీర్వదించారు. ఈ వేడుకలో కోవి చంద్రయ్య నాయుడు, షేక్ సిరాజ్ భాష, గంగాధరం, మున్నా రాయల్, ఉత్తరాజి శరవణ కుమార్, టైలర్ శ్రీను,వెంకీ, పుట్టం రాజా ముదిరాజ్, జీవీకే రెడ్డి, బాల గౌడ్, తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని చిరంజీవిని ఆశీర్వదించారు.

# క్రైస్తవులు బిసిలుగా నమోదు కావాలి

## రిజర్వేషన్ లో ఎస్సీలకు అడ్డం రాకూడదు
## హైందవ సంస్కృతి అధ్యక్షులు బాలకృష్ణయ్య



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** సమాజంలో క్రైస్తవులకు చలామణి అవుతున్న వారు బిసి కులానికి చెందిన వారిని, అయితే క్రైస్తవుల్లో ఎస్సీలు ఎక్కువగా ఉన్నారని తమది ఎస్సీ కులమని చెబుతున్నారని హైందవ సంస్కృతి అధ్యక్షులు బాలకృష్ణయ్య ఆవేదన వ్యక్తం చేశారు. అయన ఆదివారం మీడియటతో మాట్లాడుతూ, ఎస్సీ సామాజిక వర్గానికి చెందినవారు అత్యధికంగా క్రైస్తవులుగా మారిపోతుందని, క్రైస్తవులుగా మారిన ప్రతి ఒక్కరు తమ కులాన్ని కూడా మార్చుకోవాలని కోరారు. మతంలో క్రైస్తవ మతముగా ఉండి కులానికి వచ్చే ఉంది ఎస్సీలుగా నమోదు అవుతున్నారని ఆయన పేర్కొన్నారు. దీంతో ఎస్సీ వర్గాలకు అన్యాయం జరుగుతున్నాయని చెప్పారు. మతం మార్పిడి పై తాను మాట్లాడలేదని, క్రైస్తవులుగా మారిన ప్రతి ఒక్కరూ తమ పిల్లల చదువులు ఉద్యోగాల్లో బీసీ రిజర్వేషన్లకు తీసుకోవాలని ఆయన కోరారు. క్రైస్తవులుగా ఉండి ఎస్సీలుగా రిజర్వేషన్ పొందడం దారుణమన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం ప్రకారం ఎస్సీలకు అన్యాయం జరగకుండా అధికారులు చూడాలని కోరారు. బహిరంగ విచారణ చేసి క్రైస్తవులకు బీసీ సర్టిఫికెట్లు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఆదివారం అయితే చాలామంది చర్చిలకు వెళ్లి ప్రార్ధన చేస్తుంటారని, వారి పిల్లల చదువులు ఉద్యోగాల రిజర్వేషన్లు మాత్రం,తాము ఎస్సీ అని కుల ధ్రువీకరణ పత్రాన్ని తీసుకొని వస్తారని ఆయన పేర్కొన్నారు. అలాకాకుండా క్రైస్తవులంతా బీసీ రిజర్వేషన్ పొందాలని కోరారు.



## పలమనేరు బాలాజీకి
# ఘన సన్మానం

**పలమనేరు మేజర్ న్యూస్** చిత్తూరు రెవెన్యూ భవన్ లో ఆదివారం సాయంత్రం జరిగిన ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమంలో రచయిత, కవి,పెద్దపంజాణి ఎంపీడీవో పలమనేరు బాలాజీకి గురు తేజం జీవన సాఫల్య పురస్కారాన్ని అందజేశారు.ఉషోదయ ఫౌండేషన్, కేశవరెడ్డి స్మారక ఫౌండేషన్ వారు సంయుక్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో సాహితీ రంగంలో మూడు దశాబ్దాలపైగా కృషి చేస్తున్న రచయిత పలమనేరు బాలాజీని ఘనంగా సత్కరించారు.కథ కవిత నవల విమర్శ రంగాలలో జాతీయ అంతర్జాతీయ స్థాయిలోఅనేక పురస్కారాలు పొందిన బాలాజీ నాలుగు కథాసంపుటాలను, మూడు కవితా సంపుటాలను, నవలను వెలువరించారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారిచే రాష్ట్ర తెలుగు భాషా పురస్కారాన్ని స్వీకరించారు. పలమనేరు బాలాజీకి గురు తేజం జీవన సాఫల్య పురస్కారంఈ కార్యక్రమంలో ధనాసి ఉషారాణి, చిత్తూరు రూరల్ సిఐ నిత్య బాబు, శ్రీధర్ రెడ్డి తదితరులు సత్కరించారు.

## ఉపాధ్యాయులు సమాజ మార్పుకు కృషి చేయాలి

**పలమనేరు మేజర్ న్యూస్** ఉపాధ్యాయులు సమాజ మార్పుకు కృషి చేయాలని తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి అధ్యక్షులు పి. తులసినాథం నాయుడు పిలుపునిచ్చారు. ఆదివారం ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా కళామందిరంలో ఉపాధ్యాయులుగా ఉత్తమ సేవలందిస్తున్న వారిని జిల్లా స్థాయిలో గుర్తించి ఘనంగా సత్కరించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన గంగవరం మండల విద్యాశాఖాధికారి వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ సమాజాన్ని మార్చగలిగిన శక్తి కేవలం ఉపాధ్యాయులకు మాత్రమే ఉందన్నారు. పి.లత (కీలపట్ల) తేజస్వి( పలమనేరు) రాఘవ నాయుడు (ఎస్ఆర్ పురం) చంద్రశేఖర్ రెడ్డి (నెల్లిపట్ల )సాధన కుమార్ (పుల్లూరు) శశికుమార్ (బైరెడ్డిపల్లి) రాజేంద్ర (శ్రీరంగరాజపురం )రమేష్ (కలగటూరు) కృష్ణమోహన్ (కొత్తపల్లి )ను ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి పుష్ప,నరేంద్ర,శివ, జ్ఞానేశ్వర్, శ్రీధర్ స్వామి,సీతారామయ్య, ధనంజ య, విజయ్, ఉమామహేశ్వర్ రెడ్డి, పలమనేరు బాలాజీ,యుగంధర్, డాక్టర్ రజని, డాక్టర్ రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు. అలరించిన సంగీత కచేరిలి బెంగళూరుకు చెందిన జాయినింగ్ ద డాట్స్ వారి ఆధ్వర్యంలో కళామందిరంలో నిర్వహించిన సంగీత కచేరి శ్రోతలను విశేషంగా అలరించింది. బెంగళూరులోని శ్రీకృష్ణ గాన నిలయం కు చెందిన అర్చన భోజ్, అభయ్,వాసవి, ధనుష్, ప్రసీద, సుదీప్తి,మనస్వి, మనోజ్ఞజమదగ్ని, బృందం చేసిన సంగీత కచేరి ఆకట్టుకుంది. వీరిని తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు.



## డైట్ మాజీ అధ్యాపకులను
## సన్మానించిన 1986 బ్యాచ్ విద్యార్థులు




**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** జిల్లా విద్యా శిక్షణ సంస్థ డైట్ కార్వేటి నగరంలో ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భం గా ఆదివారం డైట్‌లో తన టీయా నూతనముగా ఏర్పాటు చేసిన కళావేదిక కార్యక్రమంలో డైట్ వైస్ ప్రిన్సిపాల్ దామోదరం, అదేవిధంగా మాజీ అధ్యాపకులు చెంగల్ రాజు, రఫీ, నాగరాజు నాయుడు, నిర్మలను 1986వ సంవత్సరం టి టి సి బ్యాచ్ ఉపాధ్యాయులు సాలువలు కప్పి, మెమెంటో జ్ఞాపకను అందించారు. ఈ సందర్భంగా వైస్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ డైట్లో కళావేదిక ఏర్పాటు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళా వేదిక నిర్వహకులు గాజుల నాగేశ్వరరావు, మురుగన్, మర్రి శేఖర్, ఎస్ ఎస్ నాయుడు, పట్టాభి, నరసింహులు తదితరులు ఉన్నారు.

## ముగిసిన దసరా సెలవులు

### - నేటి నుంచి విద్యాసంస్థలు పునఃప్రారంభం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రవేట్, పాఠశాల లు, జూనియర్, డిగ్రీ కళాశాలలకు దసరా సెలవులు ముగిశాయి. ఈ మేరకు ఇప్ప టికే అధికారులు ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. గత నెల 22 నుంచి పది రోజులు పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు సెలవులలో గడిపారు. దీంతో సోమవారం నుంచి పునః ప్రారంభం కానున్నాయి. ఈ సెలవుల్లో గడిపిన విద్యా ర్థులు పుస్తకాలు చేతపట్టి తరగతులకు హాజరయ్యేందుకు సన్నద్ధమవుతున్నారు.

## ఘనంగా 'సింగంశెట్టి' జన్మదిన వేడుకలు

**తిరుపతి, మేజర్‌న్యూస్:** రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ ఉపాధ్యక్షులు సింగంశెట్టి సుబ్బరామయ్య జన్మదిన వేడుకలను కూటమి నాయకులు, ఆత్మీయులు స్నేహితుల మధ్య ఆదివారం ఘనంగా జరిగాయి. నైనార్ బిల్డింగ్ లో సింగంశెట్టి సుబ్బరామయ్యకు కూటమి నేతలతో పాటు పలువురు నాయకులు, సన్నిహితులు, స్నేహితులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి కేక్ కట్ చేసి తినిపించారు. సింగంశెట్టి సుబ్బరామయ్య రాజకీయంగా భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు అలంకరించాలని, ఆయనకు వెంకటేశ్వర స్వామి ఆయురారోగ్యాలు, సుఖ సంతోషాలు కలిగి ఎప్పుడు ఆరోగ్యవంతంగా ఉండాలని వారు కోరారు.ఈ జన్మ దిన వేడుకలలో రాష్ట్ర నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం, రాయలసీమ రంగస్థలి చైర్మన్ గుండాల గోపీనాథ్ రెడ్డిలు, నైనారు శ్రీనివాసులు, కార్పొరేటర్ తిరుత్తని వేణుగోపాల్, జనసేన నేత పోకల జనార్ధన్, కార్పొరేటర్ దూది శివ, క్రికెట్ సంఘం రాష్ట్ర నేత క్రికెట్ విజయ్, కాపు సంఘం నేత సరిత నాగరాజు రాయల్, వెంకట ముని, జంగం ముని సుబ్రహ్మణ్యం, సురేంద్ర రాజు, పలువురు కాపు సంఘం నేతలు, కూటమి నాయకులు పాల్గొన్నారు.



# కూటమి ప్రభుత్వం మాటల్లోనే హామీలు.. వాస్తవంలో మోసం

## - వైసీపీ ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు జయకుమార్ రెడ్డి విమర్శ



**తడ, మేజర్ న్యూస్:** ఆటో డ్రైవర్ల సమస్యలపై వైసీపీ సీనియర్ నేత, ఆ పార్టీ ఉమ్మడి నెల్లూరు జిల్లా ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు జయకుమార్ రెడ్డి ఘాటుగా స్పందించారు. ఆదివారం తడలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఆటో డ్రైవర్లకు బంగారు కలలు చూపించిన కూటమి ప్రభుత్వం ఇప్పు డు మాట తప్పిందని ఆయన విమర్శించారు. సాధి కారిత సంస్థ ఏర్పాటు, ప్రమాద బీమా, పిల్లల విద్యా రుణాలు, చలనాలురద్దు వంటి హామీలు ఏ ఒక్కటీ అమలు కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల చెమటతో నడిచే ఆటో డ్రైవర్లను మోసం చేయడం న్యాయమా...? అని ప్రశ్నించారు. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం అమలు చేసిన 'వాహనమిత్ర' పథకం నిజమైన దీవెనగా మారిందని ఆయన గుర్తుచేశారు. షరతులు లేకుండా ప్రతి డ్రైవర్ కు రూ.10 వేలు ఇచ్చి జీవనోపాధికి తోడ్పడినది జగనన్న ప్రభుత్వం అని అన్నారు. కానీ ప్రస్తుత కూటమిప్రభుత్వం ఆటో డ్రైవర్లను ఆంక్షలతో ఇబ్బందులు పెట్టడం దారుణమని వ్యాఖ్యానించారు. ఆటో డ్రైవర్లకు సాధికారత సంస్థ ఏర్పాటు, పది లక్షల ప్రమాద బీమా, పిల్లల చదువులకు రుణాలు, బ్యాడ్జి కలిగిన ప్రతి డ్రైవర్‌కు సంవత్సరానికి పదిహేనువేల రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చి ఒక్కటినీ అమలు చేయలేదని అన్నారు. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాదయాత్రలో ఆటో డ్రైవర్ల కష్టాలు తెలుసుకుని వాహనమిత్ర పథకం ప్రారంభించారని, ఆ పథకం ద్వారా రెండు లక్షల మందికి పైగా లబ్ధిదారులు లాభం పొందారని గుర్తుచేశారు. జగనన్న ఎలాంటి షరతులు లేకుండా సహాయం అందించారని ప్రశంసించారు. మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా అర్హులందరికీ 'డ్రైవర్ అన్నల సేవలో' పథకాన్ని వర్తింప చేస్తామన్న టీడీపీ కూటమి ప్రభుత్వం వాస్తవంలో కేవలం రూ.436 కోట్లే విడుదలచేసిందని ఆవేదన వ్యక్తం చేశారు.

# పంచాయతీ నిధులు.. అక్రమ బిల్లులకు అక్షయ పాత్ర

**రేణిగుంట, మేజర్‌న్యూస్:** రేణిగుంట మేజర్ పంచాయతీలో నిత్యం పాలన గాడి తప్పుతోంది. ఈ పంచాయతీకి వచ్చే కార్యదర్శుల ఆలోచన విధానం ఏకధోరణితోనే సాగుతూ వస్తుందని నిత్యం విమర్శలు వినిపిస్తున్నాయి. ఇక్కడి పంచాయతీకి వచ్చే కార్యదర్శులందరీ వ్యవహార శైలి ఒక్కటే దీపం ఉండగానే ఇల్లు చక్కదిద్దుకోవాలనే ఆలోచనలో పంచాయతీ కార్యదర్శిలు వ్యవహరిస్తుంటారు. ఉమ్మడి జిల్లాలో ఈ పంచాయతీ కార్యదర్శి స్థానానికి ఎనలేని గిరాకీ (డిమాండ్)ఉంటుంది. ఇక్కడ నియామకం పొందాలంటే చిన్న విషయం ఏమీ కాదు. స్థానిక రాజకీయ నాయకులు పలుకుబడి పొంది స్థానిక నేతలకు భారీగా ముడుపులు చెల్లించుకుని ఈ స్థానంలో (నియామకం), చేయించుకుని ఏక ధోరణితో విధులు నిర్వహిస్తూ ప్రజల సొమ్మును అందినకాడికి దోచుకొని బదిలీపై వెళ్లిపోతుంటారు. ఈ పంచాయతీలో విధులు నిర్వహించే ప్రతి కార్యదర్శి నిత్యం అవినీతి ఆరోపణలు వెలువడుతుంటాయి. వీరికి తోడుగా అధికార పార్టీ నాయకులు అండదండలు చెయ్యందిస్తున్నాయి. గత ప్రభుత్వ హయాంలో గ్రామపంచాయతీలో అవినీతి రాజ్యమేలుతోందని విమర్శలు గుప్పించిన నాటి ప్రతిపక్ష నాయకులు నేటి అధికారపార్టీ నాయకులు అధికారం రాగానే వారికి దీటుగా ఏమాత్రం తగ్గకుండా వారు ఏరికోరి తెచ్చుకున్న అధికారులతో కలిసి చేతివాటం ప్రదర్శిస్తున్నారు. పంచాయతీలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విడుదల చేస్తున్న నిధులు, ప్రజలు పన్నుల రూపంలో చేయిస్తున్న నిధులు పక్కదారి పడుతున్నాయి. వివరాల్లోకెళ్తే గత ప్రభుత్వ హయాంలో ఏర్పడిన పాలక మండలి సభ్యులు ఉండగా ఎన్నికల అనంతరం కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో



కొందరు పాలక మండలి సభ్యులు పంచాయతీకి దూరంగా ఉంటూ అజ్ఞాతం వహిస్తున్నారు. మరికొందరు పంచాయతీలో అభివృద్ధికి సహకరిస్తూ అలాగే పంచాయతీలో జరిగే అవి నీతిపై వారిస్థాయిలో గళం వినిపిస్తున్నారు. ఈక్రమంలో స్థానిక తెలుగుతమ్ముడితో కలిసి పంచాయతీ కార్యదర్శి నకిలీ బిల్లులతో సుమారు నలభై నుండి యాభై లక్షల రూపాయలు నిధులు దారిమళ్లించారని సొంత పార్టీ నాయకులు, పాలక మండలిసభ్యులు బహిరంగ ఆరోపణ చేస్తున్నారు.

ప్రస్తుత కార్యదర్శి బాధ్యతలు స్వీకరించి సుమారు మూడు నెలలకాలంలో పాలకమండలం ఉన్న నేపథ్యంలో పాలకమండలి తీర్మానాలు, ఆమోదం లేకుం డా ఏకపక్ష నిర్ణయంతో చెత్తబండ్ల పేరుతో రూ.8,38,331, రవాణా ఖర్చుల పేరుతో అదనంగా రూ.45వేలు పాలకమండలి సభ్యులు ఆమోదం లేకుండా బిల్లులు చెల్లింపు చేపట్టారు. ఈ బిల్లులు సంబంధించి పలువురు పంచాయతీ వార్డు సభ్యులు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. సాధారణంగా పంచాయతీ కార్యదర్శి చేత బిల్లులు చెల్లింపు విషయంలో సుమారు లక్ష నుండి రెండు లక్షల రూపాయలు ఖర్చులు చేసే అధికారం కార్యదర్శి ఉంటుంది. అంతకుమించి నిధులు ఖర్చులు పెట్టే విషయంలో పంచాయతీరాజ్ చట్టం ప్రకారం పంచాయతి పాలక మండలి, సభ్యులు తీర్మానం తప్పనిసరి ఉండాలి. అలా కాకుండా అవేమి పట్టనట్టుగా స్థానికంగా పంచాయతీలో ఓతెలుగు తమ్ముడి సహకారంతో నిబంధనలకు విరుద్ధంగా చెల్లింపులు చేపట్టారని కొందరు వార్డు సభ్యులు ఆధారాలతో ప్రశ్నిస్తున్నారు.



**ఈ కొనుగోలు అంతా డీపీఓ ఆదేశాలే**

ఈ చెత్తబండ్ల వాహనాలు కొనుగోలుకు సంబంధించి కొందరు వార్డు సభ్యులు పంచాయతీ కార్యదర్శుని ప్రశ్నించగా మీకు ఎవ్వరికి నేనూ సమాధా నం చెప్పాల్సిన అవసరం లేదు ఈ కొనుగోలు డిపిఓ ఆదేశాలు మేరకు కొనుగోలు చేసాను ఏదైనా ఉంటే డిపిఓను ప్రశ్నించండి అని సమాధానం ఇచ్చారట. వాస్త వంగా ఖర్చుల విషయంలో బాధ్యతగా వ్యవహరించాల్సిన కార్యదర్శి పావలా విలువ చేసే వస్తువులకు పది రూపాయలు బిల్లులు చెల్లింపులు చేపట్టడం ఏంటని వార్డు సభ్యులు ప్రశ్నలు.

**వైసీపీ నేతలతో కుమ్మక్కైన తెలుగు తమ్ముడు....** గత ప్రభుత్వంలో కొందరు వైసిపి నేతలు చేపట్టిన పనుల సంబంధించి బిల్లులు విషయంలో కమిషన్ లకు కక్కుతి పడి వారితో చేతులు కలిపి బిల్లులతో సంబంధం లేని నకిలీ బిల్లులు పొందుపరిచి సుమారు పది లక్షల రూపాయలు బిల్లులు విత్ డ్రా చేసుకున్నట్లు స్థానిక పాలక మండల సభ్యులు ఆరోపిస్తున్నారు.

**నకిలీ బిల్లులతో చెల్లింపులు....** ఆహార పదార్థాలకు సంబంధించిన నిర్వహించే దుకాణాలు బిల్లులు చూపెట్టి శానిటేషన్, ప్లంబింగ్, వంటివి పరికరాలు కొనుగోలు చేసినట్టు సంబంధంలేని బిల్లులు చూపెట్టి వచ్చిన నిధులు అధిక మొత్తంలో లెక్కలు రాసుకొని గుత్తే దారుడు, పంచాయతీ కార్యదర్శి, తెలుగు తమ్ముడు మూడువాటాలు పంచుకున్నట్టు తెలుగుతమ్ముళ్లు, పలువురు వార్డు సభ్యులు ఆరోపిస్తున్నారు.

**కార్యదర్శి, తెలుగు తమ్ముడి చేతిలో సర్పంచ్ కీలుబొమ్మ అంటూ విమర్శ....** కూటమి ప్రభుత్వం అధి కారంలోకి వచ్చిన నాటినుండి వైసీపీ తరఫున సర్పంచ్‌గా ఎన్నికైన సర్పంచ్ వ్యవహార శైలి మారిందంటూ విమర్శ. పంచాయతీ సర్పంచ్ కూడా అన్నిటికి సంత కాలు చేసే విధంగా చేస్తూ కీలుబొమ్మలా మారాడని వైసిపి పంచాయతీ వార్డుసభ్యులు నాయకులు ఆరోపిస్తున్నారు.

**ఇందుకు ఒకటే నిదర్శనమని పంచాయతీ ప్రజలు ఆరోపిస్తున్నారు....** గతవారం జరిగిన పంచాయతీ గ్రామ సభలో పంచాయతీ కార్యదర్శి సర్పంచ్‌పై కూడా విచారణ జరుగుతుంది. విచారణ అనంతరం ప్రతి ఒక్కరిపైన చర్యలు తీసుకుంటామని సున్నితంగానే హెచ్చరించారు. అవినీతి అక్రమ బిల్లుపై రేణిగుంట పంచాయతీ వార్డు సభ్యురాలు ఆర్.విజయలక్ష్మి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ ద్వారా జిల్లా ఉన్నతాధికారులకు పంచాయతీరాజ్ శాఖ అధికారులకు ఫిర్యాదు చేశారు. నేటికీ ఆ ఫిర్యాదు పూర్తిస్థాయిలో విచారణకు నోచుకోలేదని వార్డ్ సభ్యురాలు తెలిపారు. ఇకనైనా జిల్లా ఉన్నతాధికారులు ఇలాంటి అవినీతి అక్రమ బిల్లుచెల్లింపులపై విచారణ చేపట్టి అవి నీతికి పాల్పడిన అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని రేణిగుంట పంచాయతీ పాలక మండల సభ్యులు, స్తానిక ప్రజలు కోరుకుంటున్నారు.

**డీపీఓ వివరణ...** డీపీఓ సుశీల మాట్లాడుతూ ప్రజల అవసరాలు, సౌకర్యార్థం చెత్తసేకరణకు సంబంధించి కొనుగోలు చేయమన్నది మాట వాస్తవమే కానీ, పూర్తిస్థాయిలో నిబంధనలకు అనుగుణంగా పంచాయతీ పాలకమండలి సభ్యుల, ఆమోదంతో చేపట్టాలని సూచించాము. అలా కాకుండా ఏకపక్ష నిర్ణయంగా వ్యవహరించి నట్టు తెలిస్తే సంబంధిత అధికారిపై చర్యలు తీసుకుంటామన్నారు.

# కూల్చి వేతలు మా లక్ష్యం కాదు... అభివృద్ధి సంక్షేమం మా లక్ష్యం

### పాత వార్డుల ప్రకారమే ఎన్నికలు... మంత్రి పొంగూరు

**గూడూరు, మేజర్‌న్యూస్:** పురపాలక సంఘాల పరిధిలో కూల్చివేతలు మా అభిమతం



కాదని అభివృద్ధి సంక్షేమం మా లక్ష్యమని పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ పేర్కొన్నారు. ఆదివారం గూడూరు డివిజన్ పరిధిలోని పురపాలక సంఘాలలో అమృత పథకం నిధుల వినియోగంపై గూడూరు, వెంకటగిరి, సూళ్లూరుపేట శాసనసభ్యులు, పురపాలక సంఘ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పురపాలక సంగలు, పట్టణాల్లో నిర్మాణాల్లో అతిక్రమణలపై ,న్యలు తీసుకుంటే దాదాపు సగంపైనే తొలగించాల్సి ఉంటుందని అది తమ లక్ష్యం కాదని అభివృద్ధి సంక్షేమం కోసం తమ ప్రభుత్వం కృషి చేస్తున్టన్లు తెలిపారు. పట్టణాల్లో నిర్మాణాలు క్రమబద్దీకరించుకునేందుకు అందుకే అవకాశం కల్పించినట్లు తెలిపారు. ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకుని తమ కట్టడాలకు అనుమతులు పొందాలని సూచించారు. ఎన్నికల్లో తమ పార్టీ ఇచ్చిన హామీల మేరకు ప్రభుత్వంలో అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే ఇచ్చిన హామీలతోపాటు ఇవ్వని హామీలు అమలు చేసిన ఘనత తమదన్నారు. ప్రతిపక్షం క్రియాశీలకంగా వ్యవహరించకుండా కేవలం లేనిపోని ఆరోపణలు చేస్తూ ప్రజలను తప్పుదారి పట్టించే పనిలోనే ఉందని ఆరోపించారు. గూడూరు మునిసిపాలిటీకి అమృత స్కీం కింద నిధులు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. అలాగే పట్టణంలో డ్రైన్ లు అభివృద్ధి కొరకు 25 కోట్లు మంజూరు చేయడం కూడా చాలా సంతోషంగా ఉందని అన్నారు. గత ప్రభుత్వం కొన్ని పంచాయతీలను మునిసిపాలిటీలో కలపడం వలన ఆ పంచాయతీలలో అభివృద్ధి లేక ప్రజలు ఇబ్బంది పడుతున్న దృష్ట్యా కలిపిన పంచాయతీలను తొలగించాలని మంత్రికి ఎంఎల్ఏ పాశిం విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన మంత్రి వీలైనంత త్వరగా కలిసిన పంచాయతీలను తొలగించి గతంలో ఉన్న వార్డుల ప్రకారమే మునిసిపాలిటీ ఎలక్షన్లు జరిగేలా చూస్తామని తెలిపారు. గత ప్రభుత్వం చేసిన నిర్వాకం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ సమావేశంలో ఎంఎల్ఏలు సునీల్‌కుమారన్ (గూడూరు), విజయశ్రీ (సూళ్లూరుపేట) రామకృష్ణ (వెంకటగిరి)లతో పాటు సబ్ కలెక్టర్ రాఘవేంద్రమీనా, కమిషనర్ వెంకటేశ్వర్లు, అధికారులు, తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కుంభాభిషేక ఉత్సవాల్లో ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** అనంతపురం జిల్లాలో జరిగిన ఆలయ కుంభాభిషేక వేడుకల్లో ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ పాల్గొన్నారు. అనంతపురం జిల్లా బత్తలపల్లి మండలం గంటాపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన సీతారామ లక్ష్మణ సమేత ఆంజనేయ స్వామి వారి ఆలయ కుంభాభిషేక వేడుకలకు గ్రామస్తుల ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ హాజరయ్యారు. ఎమ్మెల్యేతో పాటు ఉత్సవాలకు హాజరైన అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాదరావు, తెదేపా నాయకుడు పరిటాల శ్రీరామ్‌ని గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికా రు. గజమాలతో సత్కరించారు. ఉత్సవాల్లో ఎమ్మెల్యే సోదరుడు గురజాల జీవన్ కుటుంబ సమేతంగా పాల్గొన్నారు.



# రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవాలలో కోలా ఆనంద్

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఆర్ఎస్ఎస్ శతాబ్ద ఉత్సవాలలో బిజెపి నేత కోలా ఆనంద్ పాల్గొన్నారు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ 1925 లో స్థాపించి వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శ్రీకాళహస్తి పట్టణం సరస్వతి శిశుమందిర్‌లో విజయదశమి ఉత్సవాలలో భాగంగా రాష్ట్రీయ స్వయం సేవకులు, సంఘ ప్రచారకులు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ 1925 నుంచి దేశ సేవ, అభివృద్ధి, ఈ దేశం యొక్క నాగరికత, సంప్రదాయాలను కాపాడుకోవడంలో గత వంద సంవత్సరాలనుండి విశేష కృషి చేస్తూ ఎంతో మంది ఉత్తములను, నిస్వార్ధపరులను ఈ దేశ సేవకులుగా మలుస్తూ రాష్ట్రపతిని, ఉపరాష్ట్రపతిని, ప్రధానమంత్రిని, ముఖ్యమంత్రిలను, అనేక మంది పార్లమెంటు సభ్యులను, శాసన సభ్యులను అందించిన ఘనత స్వయం సేవక్ ది అని తెలియజేశారు. దేశంలో ఏ విపత్తు జరిగిన సంఘం ముందు ఉంటుందని అలాంటి దానిలో మేము భాగస్వామి అయినందుకు ఎంతో గర్వంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి కొండేటి గోపాల్, మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రజ్ఞశ్రీ,, సీనియర్లు అమర్నాథ్, ఉమా సింగ్, ఇమిడిశెట్టి మోహన్ రావు, పుణ్యం ఢిల్లీ కుమార్, మద్దు వాసు యాదవ్, పట్టణ ప్రధాన కార్యదర్శి చందురాయల్, జిల్లా యువ మోర్చా ఉపాధ్యక్షులు సజ్జ హరీష్, రవి రాయల్, చోటు, గిరధర్ సాయి, చైతన్య, రాజా తదితరులు పాల్గొన్నారు.



# పారిశుధ్య పనుల అమలులో నో కాంప్రమైజ్

(మొదటి పేజీ తరువాయి)

ప్రత్యేకించి 50డివిజన్లో ఏడాదిన్నర కాలంలో సుమారు 200 అభివృద్ధి పనులను చేపట్టి పూర్తి చేయడం జరిగిందన్నారు. అందులో 120కి పైగా నూతన కాలువల నిర్మాణం అదేవిధంగా 80 పనులకు పైగా నూతన రోడ్ల నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. అదనంగా నగరపాలక సంస్థ పరిధిలో మరో 250 కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు సంబంధించి శాసన సభ్యులు గురజాల జగన్మోహన్ ఆధ్వర్యంలో నగరపాలక వర్గం ఆమోదంతో జిల్లా కలెక్టర్ అనుమతితో ప్రభుత్వానికి నివేదిక పంపడం జరిగిందన్నారు. ప్రభుత్వం నుండి సానుకూల స్పందన రావడం జరిగిందని దీనికి చిత్తూరు శాసనసభ్యులు గురజాల జగన్మోహన్ ప్రత్యేక కృషి చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం నుండి నిధులు అందిన వెంటనే సంక్షేమ కార్యక్రమాలను చిత్తూరు నియోజకవర్గ శాసనసభ్యుల అనుమతి మేరకు నగరపాలక కార్యవర్గం ఆధ్వర్యంలో చేపట్టడం జరుగుతుందన్నారు. చిత్తూరు నగరపాలక సంస్థకు పన్నుల రూపంలో రావలసిన ఆదాయంపై ప్రత్యేక దృష్టి సారించి, ఆస్తి పన్ను ఇతర పన్నులను వసూలు చేస్తున్నామన్నారు. మొండి బకాయిలపై ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతోందని అన్నారు. ప్రజలు సకాలంలో నగరపాలక సంస్థకు చెల్లించవలసిన బకాయిలను చెల్లించాలని అప్పుడే ప్రజలకు అందుతున్న సేవలు మరింత వేగంగా అందించేందుకు అవకాశం ఉంటుందన్నారు. ప్రజల ఆరోగ్యం,సంక్షేమం ప్రధాన అంశంగా నగరపాలక సంస్థ ముందుకు పోతోందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు పరుస్తున్న స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణాంధ్ర కార్యక్రమాలలో చిత్తూరు నగరపాలక సంస్థ ముందు వరుసలో ఉండేవిధంగా పనులు చేయిస్తున్నామన్నారు. పారిశుధ్య విభాగంలో ఉన్న 495 మంది సిబ్బందితో నిరంతరం నగరపాలక సంస్థ పరిధిలోని 50 డివిజన్లో పారిశుధ్య కార్యక్రమాలను మెరుగుపరిచేందుకు కృషి చేస్తుండడం జరుగుతుందని అన్నారు. లోతట్టు ప్రాంత డివిజన్లో వర్షాల వల్ల దెబ్బతిన్నటువంటి కాలువలను రహదారులను ఎప్పటికీ ఎప్పుడు మరమ్మత్తులు చేయించి ప్రజలకు ఎలాంటి వ్యాధులు సంక్రమించకుండా ప్రతిష్ట చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. అలాగే ప్లాస్టిక్ వాడకం ద్వారా వచ్చే అనర్థాల పై ప్రజలకు అవగాహన కల్పిస్తూ తరచూ దాడులు నిర్వహిస్తున్నామన్నారు. నిత్యం పారిశుధ్య పనులలో నిమగ్నమైన పారిశుధ్య కార్మికుల ప్రజలు స్వచ్ఛందంగా సహకరించి ఇండ్ల నుండి వెలువడే వస్తాలను రోడ్లపై వెయ్యకుండా అవగాహనతో నడుచుకోవాలని పిలుపునిచ్చారు. వ్యర్థాలను ఎక్కడ పడితే అక్కడ వేయడం ద్వారా పారిశుధ్యంలోపిస్తుందని దీనిపై ప్రజలు మరింత అవగాహన కలిగి ఉండాలన్నారు. అలాగే వీధి సునకాల నిర్మూలన, దోమల నివారణకు ప్రత్యేక చొరవ తీసుకున్నట్లు తెలిపారు, ప్రస్తుతం ఆరు మిషన్ల ద్వారా ప్రతిరోజు డివిజన్ల వారిగా ఫాగింగ్ చేస్తున్నామని అదేవిధంగా వీధి సునకాలను తీసుకువచ్చి ఆపరేషన్లు చేయడం జరుగుతుందని అన్నారు. వీటితోపాటు మురుగునీటి కాలువలలో వ్యర్థాలు లేకుండా చూడడం కోసం అన్ని డివిజన్లో శానిటేషన్ సిబ్బంది ద్వారా గ్యాంగ్ వర్కులు చేపడుతున్నా. పనులన్నిటిలో ఎలాంటి నిర్లక్ష్యానికి అవకాశం లేకుండా నిరంతరం నగరపాలక సంస్థ ఆరోగ్య విభాగ ఆధ్వర్యంలో పర్యవేక్షించడం జరుగుతుందని కమిషనర్ నరసింహ ప్రసాద్ తెలిపారు. గతంలో చిత్తూరు నగరపాలక సంస్థ ఉన్న స్థితిని మార్చి శాసనసభ్యులు సహకారంతో చిత్తూరు నగరపాలక సంస్థ పాలక వర్గ ఆధ్వర్యంలో స్వర్ణ నగరపాలక సంస్థ దిశగా ముందుకు తీసుకెళుతున్నామని అన్నారు. రాష్ట్రంలోని చిత్తూరు నగరపాలక సంస్థను మొదటి స్థానంలో నిలిపేందుకు ప్రజలు కూడా అవగాహనతో తమ సహాయ సహకారాలను స్వచ్ఛందంగా అందించాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు కమిషనర్ తోపాటు నగరపాలక సంస్థ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ లోకేష్, మునిసిపల్ ఇంజనీర్ రెడ్డిలు ఉన్నారు.

# రేపు నారావారిపల్లెకి రానున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

**సిఎం పర్యటన ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలి**

**జాయింట్ కలెక్టర్**

**ముఖ్యమంత్రి పర్యటనలో భద్రత కట్టుదిట్టంగా ఏర్పాట్లు: ఎస్పీ**

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈనెల 7వ తేదీన మంగళవారం స్వగ్రామమైన నారావారిపల్లికి రానున్నారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా నారావారిపల్లెలో భద్రత ఏర్పాట్లను జిల్లా జాయింట్ కలెక్టర్ జిల్లా ఎస్పీ ఆదివారం పరిశీలించారు. కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేసినట్లుగా జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు మీడియాకు తెలిపారు. సీఎం చంద్రబాబు నాయుడు కుటుంబ సమేతంగా ఈ నెల7న చంద్రగిరి మండలం నారావారిపల్లెకు రానున్నారు. మంత్రి నారా లోకేశ్ కూడా వస్తున్నారు. ఆ రోజు ఉదయం 9 గంటలకు ఉండవల్లి నుంచి నేరుగా హెలికాప్టర్లో బయలుదేరి అగ్రి కల్చర్ కళాశాలలో ఏర్పాటు చేస్తున్న హెలిప్యాడ్కు చేరుకుంటారు. అక్కడ్నుంచి నారావారిపల్లెకు వెళ్లి రామ్మూర్తి నాయుడి సమాధి వద్ద నివాళులర్పిస్తారు. అనంతరం 11వ నెల విస్తరణ కార్యక్రమంలో పాల్గొంటారు. సాయంత్రం 4 గంటలకు సీఎం తిరుగు ప్రయాణమవుతారు. కాగా, వ్యవసాయ కళాశాల గ్రౌండులో ఏర్పాటు చేస్తున్న హెలిప్యాడ్ వద్ద ఆదివారం పారా మిలటరీ బలగాలు, డాగ్, బాంబు స్క్వాడ్లు తనిఖీలు చేశాయి. అదనపు ఎస్పీ రవి మనోహరాచారి, చంద్రగిరి డీఎస్పీ ప్రసాద్, సీఐ ఇమ్రాన్బాషా, రిజర్వు బలగాలు పలు ప్రాంతాల్లో తనిఖీలు చేపట్టారు. ఆదివారం మధ్యాహ్నం పోలీస్ గెస్ట్ హౌస్ నందు సిఎం పర్యటన ఏర్పాట్లపై ఎఎస్లోఎల్( ముందస్తు భద్రత లైజన్) జిల్లా జాయింట్ కలెక్టర్, ఎస్పీ సుబ్బరాయుడుతో కలిసి అధికారులతో సమీక్ష నిర్వహించారు. నారావారిపల్లెలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను జిల్లా జాయింట్ కలెక్టర్ అధికారులకు వివరించారు. భద్రత ఏర్పాట్లపై ఎస్పీ సుబ్బరాయుడు తగు ఆదేశాలు జారీ చేశారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రగిరి మండలం నారావారిపల్లెలో వివిధ కార్యక్రమాలలో పాల్గొనడానికి ఈ నెల 07న మంగళవారం రానున్నారని, ముందుగా అగ్రికల్చర్ యూనివర్సిటీ వద్ద ఏర్పాటు చేసిన హెలిపాడ్‌కు చేరుకుని అనంతరం రోడ్డు మార్గాన నారావారిపల్లెకు వెళ్లనున్నారని తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖ వారు స్పెషలిస్ట్ డాక్టర్లు ఏర్పాటు, సేఫ్ రూమ్ ఏర్పాటు, అధునాతన లైఫ్ సపోర్ట్ అంబులెన్స్, ఫైర్ సేఫ్టీ, హెలిపాడ్ వద్ద బారికేడ్ ఏర్పాటు, నిరంతరాయ విద్యుత్ తదితర ఏర్పాట్లపై విధులు కేటాయించబడిన అధికారులు ఎలాంటి అలసత్వం లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖ తరపున బందోబస్తు పక్కాగా ఉండాలని, ఎలాంటి నిర్లక్ష్యం వహించరాదని పోలీస్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో సీఎం సెక్యూరిటీ అధికారులు, అదనపు ఎస్పిలు రవి మనోహరాచారి, శ్రీనివాస రావు, నాగభూషణరావు, వెంకట రాముడు, తిరుపతి ఆర్డిఓ రామ్మోహన్, డి.పి. ఓ సుశీల దేవి, ఆర్ అండ్ బి ఎస్.ఈ. రాజా నాయక్, డీఎస్ఓ, డి ఎం అండ్ హెచ్ ఓ, అగ్నిమాపక సిబ్బంది, జిల్లా అధికారులు, చంద్రగిరి, తిరుపతి తహశీల్దార్లు పాల్గొన్నారు.





# ఘనంగా భక్త కనకదాసు విగ్రహావిష్కరణ

**తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్:** ఆదివారం స్థానిక ఆర్టీసీ కూడలి నందు భక్తకనకదాసు విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహించారు. భక్తకనకదాసు విగ్రహస్థాపన కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భక్త కనకదాసు విగ్రహ ఆవిష్కరణకు ముఖ్య అతిథులుగా కర్నూలు రాజ్యసభ సభ్యులు నాగరాజు,రాష్ట్ర బీసీ వెల్ఫేర్, జౌళిశాఖ మంత్రి సవిత, కర్ణాటక మాజీమంత్రి రేవన్న, ఎమ్మెల్యే అరణి శ్రీనివాసులు, ఏపీ యాదవకార్పొరేషన్ చైర్మన్ నరసింహయాదవ్, బెంగళూరు కనకదాస మఠం సిద్ధ రామానంద స్వామి, కురబ కుల పెద్దలు హాజరయ్యారు.స్థానిక బాలాజీ కాలనీలోని మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి మంత్రి సవిత అక్కడి నుంచి ర్యాలీగా బయలుదేరి మార్గమధ్యలో ఉన్న దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ విగ్రహానికి,మహాత్మా గాంధీ విగ్రహానికి, డా.బీ.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆతర్వాత బస్టాండ్ సమీపంలో ఏర్పాటు చేసిన శ్రీభక్తకనకదాసు విగ్రహాన్ని ఆవిష్కరించి, పూలమాలలు వేసి ఘననివాళులర్పించారు. రాష్ట్ర బీసీ వెల్ఫేర్, జౌళి శాఖ మంత్రి సవిత మాట్లాడుతూ నాన్నగారి పేరు మీద విగ్రహం వితరణ ఇవ్వడం ఆనందంగా ఉందని తెలిపారు. కురబలకు ఏ అవసరం ఉన్న మునుముందు సహాయం అందించడా నికి వెనుకాడ బోనని తెలియజేశారు. రేవన్న మాట్లాడుతూ కురుబ భవన్ మంజూరు చేసుకుంటే భవనంకు అవసరమైన వాటన్నిటిని సమకూరుస్తానని హామీ ఇచ్చారు. సిద్ధ రామానంద స్వామి మాట్లాడుతూ అక్కడ భక్త కనకదాసు ఉంటాడని కొనియాడారు. తిరుపతి శాసనసభ్యులు అరణి శ్రీనివాసులు మాట్లాడుతూ మీకు ఏ అవసరం ఉన్నా నేను ముందు ఉంటానని,నా సహాయం మీకు అందిస్తానని తెలిపారు.ఏపీ యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్ మాట్లాడుతూ కనకదాసు విగ్రహం తిరుపతిలో ఏర్పాటు చేయడం శుభ పరిణామంగా భావిస్తున్నానన్నారు.కురబ,కురవ, కురుమ కుల పెద్దలు ఈ కార్యక్రమానికి హాజరైన అతిథులు అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నాము అని తిరుపతి భక్త కనకదాస విగ్రహ ఆవిష్కరణ కమిటీ పెద్దలు తెలియజేశారు.



# ఆలయంలోకి రావద్దు... దళితులపై వివక్ష

**ఆలయంలోకి రాకుండా అడ్డగింత... గుడికి తాళం వేసిన పూజారి**

**దొరవారిసత్రం, మేజర్‌న్యూస్:** మండలంలోని పాళెంపాడుగ్రామంలో కోరిందమ్మ గ్రామ దేవతకి ఆదివారం గ్రామంలోని దళితులు పొంగళ్లు పెట్టేందుకు ఆలయానికి వెళ్లగా ఆలయ పూజారి దళితులకు గుడిలోకి ప్రవేశం లేదంటూ ఆలయానికి తాళం వేసుకుని అక్కడి నుంచి వెళ్లిపోయాడు. దీంతో దళితులు ఆలయంముందు నిరసన చేశారు. అయితే వారిని ఆలయంలోకి వెళ్ల నివ్వకుండా అగ్రకులస్తులు గుడి పూజారి చేత తాళాలు వేయించారని దళితులు ఆరోపించారు. దళితులు ఇచ్చిన పిర్యాదు మేరకు ఎస్సై అజయ్ బాబు స్పందించి సంఘటనా స్థలానికి చేరుకుని దళితులకు ఆలయంలోకి ప్రవేశం కల్పించారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ఆ గ్రామస్తులను హెచ్చరించారు. పునరావృతమైతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆలయ పూజారికి, గ్రామస్తులకు తెలిపారు. అదేవిధంగా సూళ్లూరుపేట తీరప్రాంతాలలో ఉన్న 3 పంచాయితీల్లోని దామరాయి పంచాయితీలో ఉన్న కొల్ల పట్టు గ్రామంలో వెలసి ఉన్న అక్కాలమ్మ, కడపత్ర పంచాయతీలో ఉన్న యల్లమ్మ, ఆలయం, పత్రంగమ్మ, కొరిడి పంచాయితీలో ఉన్న యల్లమ్మ ఆలయాల్లో కూడా దళితులకు ప్రవేశం లేకుండా చేస్తున్నారని, దళితులపై కులవివక్ష చూపినవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని దళిత సంఘాల నాయకులు కోరుతున్నారు.





## మేధావులతో ఒక రౌండ్ టేబుల్ సమావేశం

**కోట మేజర్‌న్యూస్:** మండలంలోని విద్యానగర్ కేంద్రంగా సమాజ చైతన్య సమితి ఆఫీసులో జరిపిన మన ఉద్దేశాలను వివిధ వర్గాలకు తెలియచేసే ప్రయత్నం చెయ్యాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. కనీసం రెండు వందల మంది మేధావులు కలవాలని వివిధ అంశాల మీద మనం చర్చించి భవిష్య కార్యాచరణ రూపొందించాలి. మన సామాజ చైతన్య సమితి గ్రూపు సభ్యులు అందరూ ఈ మీటింగ్‌ని ప్రతిష్టాత్మకమైనదిగా భావించి ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఇప్పటి నుంచి మీకు సన్నిహిత సంబంధాలు కలిగి ఉన్న స్నేహితులను ఆహ్వానించి ఆ రోజున మన మీటింగ్‌కి హాజరయ్యే విధంగా ఒప్పించి సభను దిగ్విజయం చెయ్యాలని నవంబర్ 5వ తేదీన ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఉంటుందని సామాజ చైతన్య సమితి సభ్యులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సామాజ చైతన్య సమితి సభ్యులు పాల్గొన్నారు.





## సినీ నటుడుని కలసిన అట్ల కృష్ణయ్య

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** సినీనటుడు సుమన్‌గౌడ్‌ను మండలంలోని పునబాక గ్రామానికి చెందిన వైసీపీ కళాకారుల మండల అధ్యక్షులు, పెళ్లకూరు మండల గౌడ్‌సంఘం అధ్యక్షులు అట్ల కృష్ణయ్య గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు.శ్రీకాళహస్తి దేవస్థానంలోని రాహుకేత పూజకు విచ్చేసిన సినీ నటుడు సుమన్ గౌడ్‌ను అయన శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. పలు విషయాలను అయనతో చర్చించారు.

## నేడు మండల మీట్

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని స్థానిక మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం నందు నేడు మధ్యాహ్నం 2 గంటలకు సాధారణ సర్వ సభ్య సమావేశం జరగనున్నట్లు మండల ఎంపిడిఓ ప్రమీలరాణి ఒక ప్రకటనలో తెలిపారు. వారు మాట్లాడుతూ సర్వ సభ్య సమావేశం మండల పరిషత్ అధ్యక్షులు పోలంరెడ్డి శేఖర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించడం జరుగుతుందన్నారు. అన్ని శాఖల మండల అధికారులు తమ ప్రగతి నివేదికలతో సమావేసానికి హాజరు కావాలన్నారు. మండలంలోని ఎంపిటిసీలు, జడ్పీటీసీలు సర్పంచ్‌లు, మండల జిల్లా కో ఆప్షన్ సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు తప్పకుండా హాజరు కావాలన్నారు.

## కార్మికుల సమస్యల పరిష్కారానికి యూనియన్ ముందుంటుంది

**తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్:** యూనియన్‌ను బలోపేతం చేయాలని, కాంట్రాక్ట్, రెగ్యులర్ కార్మికుల సమస్యల పరిష్కారానికి జనశక్తి విద్యుత్ ఎంప్లాయిస్ ఎల్లప్పుడూ ముందుంటుందని యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు తోకల అశోక్ కుమార్ స్పష్టం చేశారు. ఆదివారం స్థానిక ఏపీఎస్ ఇబి గెస్ట్‌హౌస్ రంగనాథ నిలయం లో ఆంధ్రప్రదేశ్ స్టేట్ జనశక్తి విద్యుత్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న యూనియన్ గౌరవ అధ్యక్షుడు అలహరి సుధాకర్ మాట్లాడుతూ విద్యుత్ కార్మికుల సమస్యలను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడానికి కృషి చేస్తామన్నారు.అనంతరం యూనియన్ ముఖ్య సలహాదారు సాయి సుధాకర్ మాట్లాడుతూ.. కిందిస్థాయి ఉద్యోగులు తమ యూనియన్ బలోపేతానికి కృషి చేయాలని,వారి సమస్యల పరిష్కారం కోసం కూడా యూనియన్ కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. సమావేశంలో యూనియన్ రాష్ట్ర కోశాధికారి ఎస్.పవన్ కుమార్,జాయింట్ సెక్రెటరీ వెంకటాద్రి,డిస్కమ్ అధ్యక్షుడు శ్రీరామ్ మల్లికార్జున,కోశాధికారి పి.సోమశేఖర్, కెవి.ప్రసాద్,వి.ముని రామకృష్ణ, జీ.రమేష్ బాబు,కాంట్రాక్ట్ కార్మికుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బంగారు వెంకటేష్,కాంట్రాక్ట్ డిస్కం అధ్యక్షుడు రామానాయుడు ధర్మేంద్ర,కార్యదర్శి పీజీ.రాజు, ఉపాధ్యక్షుడు బి.కిరణ్, ఎం.భాను చంద్ర తదితరులు పాల్గొన్నారు.



## క్రీడలతో మానసిక ఉల్లాసం

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** క్రీడలతో మానసిక ఉల్లాసం సాధ్యమని చిత్తూరు నియోజకవర్గ ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ తెలిపారు. జర్నలిస్ట్ స్పోర్ట్స్ అసోసియేషన్ అనంతపురం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జర్నలిస్ట్ ప్రీమియర్ లీగ్ 2025 అనంతపురం పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ రాష్ట్ర మంత్రి సత్య కుమార్ యాదవ్, రాయదుర్గం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కాల్వ శ్రీనివాసులు, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకట ప్రసాద్, ఇతర నాయకులతో కలిసి పాల్గొన్నారు. క్రీడాకారులను పరిచయం చేసుకుని పోటీలను ప్రారంభించారు. జర్నలిస్టుల సంక్షేమానికి కోటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.



## కళ్యాణమండపం ప్రారంభించిన ఎమ్మెల్యే

**గూడూరు, మేజర్‌న్యూస్:** గూడూరు పట్టణంలోని ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవాసంఘ సమాఖ్య ఆధ్వర్యంలో నిర్మించిన కళ్యాణమండపాన్ని ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్‌కుమార్ ప్రారంభించారు. ఆదివారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తన విజయంలో కీలకంగా వ్యవహరించిన బ్రాహ్మణులకు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. అభివృద్ధి పనులకు సహాయం అందించిన దాతలను ఎమ్మెల్యే సన్మానించారు. ఎమ్మెల్యేని మరియు డాక్టర్ జనార్దన్ రెడ్డిని శిరోమణి శర్మ ఆశీర్వాదం చేసి సన్మానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏ కార్యక్రమమైనా పూర్తి అవ్వాలంటే సమర్ధుడైన వ్యక్తి ఉండాలని బ్రాహ్మణ సంఘ అధ్యక్షులు శివకుమార్ ఎంత ఉత్సాహంగా దాతల నుండి సహాయం పొంది కళ్యాణ మండపం ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. డాక్టర్ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ బ్రాహ్మణ కళ్యాణ మండపానికి మా వంతుగా సహకారం అందించామని దాతలు అందించిన సహాయాన్ని సక్రమంగా వినియోగిస్తే దాతలకు కొదవలేదని శివకుమార్ ఎంతో నిబద్ధతగా అనేకమంది దాతలు సంప్రదించి కళ్యాణ మండపాన్ని ఇంత అభివృద్ధి చేశారని బ్రాహ్మణులంతా ఐకమత్యంగా ఉండి ఇంకా అనేక కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు రామ్‌మూర్తి, జనరల్ సెక్రటరీ శ్రీనివాసులు, కోశాధికారి ఉద్య లలిత, కమిటీ సభ్యులు కమిటీ సభ్యులు శ్రీనివాసరావు, నరసింహారావు, వెంకటేశ్వరరావు, చెన్నూరు పద్మావతి, శ్రీనివాస్ కుమార్, అశోక్ కుమార్, నారాయణమూర్తి, వెంకట సుబ్బారావు, రాజా, చైతన్యప్రసాద్, వంశీకృష్ణ, ప్రసన్న కుమార్, ముని గిరీష్, బాలకృష్ణ రాజు, శ్రీకాంత్ రెడ్డి, పుట్టా శంకరయ్య వల్లం కొండ వెంకటసుబ్బయ్య శివప్రసాద్ పాల్గొన్నారు.




## ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పేద ప్రజలకు పార్టీలకతీయుతంగా సాయం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి మండలంలో వివిధ అనారోగ్య కారణాలతో బాధపడుతూ ముఖ్యమంత్రి సహాయనిధికి ఆర్థిక సహాయం కొరకు అభ్యర్థించిన వారి అభ్యర్థనను మన్నించి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పంపించిన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను బొజ్జల బృందమ్మ స్వయంగా లబ్ధిదారులూ ఇంటింటికి తిరుగుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. శ్రీకాళహస్తి రూరల్ మండలం 9,04,857 రూపాయలు చెక్కులను 14 మంది లబ్ధిదారులకు బొజ్జల బృందమ్మ పంపిణీ చేశారు. జి.లక్ష్మి, ఇనగలూరు, ఏం.శివకుమార్,తొండమనాడు, పి.వేణు, ఊరందూరు, వెంకటయ్య,వేడం, వెంకటేష్, రెడ్డిపల్లి, ముని చైతన్య, ఊరందూరు, శేఖర్, బ్రహ్మనపల్లి, శివయ్య, కాపుగున్నేరి, వై.ధరణి, యార్లపూడి, మధురంభ, యార్లపూడి, వెంకటేశ్వర రెడ్డి, అమ్మపళ్లెం, కృష్ణమనాయుడు, కమ్మకోత్తూరు, సాయిసునీల్, ఎంపేడు పంపిణీ చేశారు. బొజ్జల బృందమ్మ మాట్లాడుతూ సీఎంఆర్ఎఫ్ ద్వారా నిర్భాగ్యులకు సహాయం చేయడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ముందుంటారన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు రంగినేని సంచయ్య నాయుడు, రూరల్ మండలం అధ్యక్షులు అచ్చుంతల కృష్ణ యాదవ్, బొల్లినేని జగన్నాథం నాయుడు, పాపిరెడ్డి. తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## పుట్టాలమ్మ గ్రామ దేవత ఆశీర్వాదం అందరికీ కలగాలి

### తొండమాన్ పురం, రామలింగాపురం గ్రామలు ప్రజలు

**శ్రీకాళహస్తి రూరల్, మేజర్‌న్యూస్:** పుట్టాలమ్మ గ్రామ దేవత పొంగళ్ల మహోత్సవంలో భాగంగా తొండమాన్‌పురంలోని పుట్టాలమ్మ ఎల్లమ్మవార్ల దేవాలయంలో పొంగల్ల మహోత్సవం అంగరంగ వైభవంగా భక్తిశ్రద్ధలతో జరిగింది. ఈ కార్యక్రమంలో తొండమాన్ పురం, ఎగువవీధి, దిగువవీధి గ్రామలు ప్రజలు పుట్టాలమ్మ అమ్మ ఊరైన రామలింగాపురం గ్రామలు ప్రజలు, చుట్టుపక్కల గ్రామ ప్రజలు, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు. ఉదయం నుంచే భక్తిశ్రద్ధలతో మహిళా భక్తులు పొంగళ్ళు పెట్టి అమ్మవారికి నైవేద్యం చేసి హారతుల అందించారు. అనంతరం అమ్మవారి గుడి ప్రాంగణంలో అమ్మవారి బొమ్మ గీసి గంగ పెట్టి పెట్టి , దానికి ప్రత్యేక పూజలు చేసి ఊరంతా ఊరేగిస్తారు, ఇలా చేయడం వల్ల ఊరంతా అరూర్‌ఆరోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉంటారని గ్రామ ప్రజలు నమ్మకం. అనంతరం మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం జరిగింది .రాత్రి అమ్మవారికి ప్రత్యేక అలంకరణతో ఊరేగింపు జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి రూరల్ మండలం నాయకులు కామేష్ యాదవ్, ఊరు పెద్దలు శేఖర్‌రెడ్డి, వెంకటరాయలు, బ్రి పార్థ సారథి, బాలసుబ్రమణ్యం, యోగానంద్, పూజారి మని పాల్గొన్నారు.




## గూడూరు అభివృద్ధికి సహకరించాలని మంత్రికి వినతి

**గూడూరు, మేజర్‌న్యూస్:** గూడూరు పురపాలక సంఘం అభివృద్ధికి సహకారం అందింఆచలని పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణకి జనసేన లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి, ఉమ్మడి నెల్లూరు జిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షులు తీగల చంద్రశేఖరరావు విజ్ఞప్తి చేశారు. ఆదివారం గూడూరు పర్యటనకు వచ్చిన మంత్రి నారాయణకు మున్సిపాలిటీలో ఇంజనీరింగ్ విభాగంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, అసిస్టెంట్ ఇంజనీర్లు, పబ్లిక్‌హెల్త్ విభాగంలో ఫుడ్ ఇన్స్పెక్టర్, శానిటరీ ఇన్స్పెక్టర్ నియమించాలని కోరారు. మంత్రి నారాయణను జనసేన పార్టీ నాయకులు కలసి మున్సిపల్ పరిధిలోని సమస్యలను పరిష్కరించి పట్టణ అభివృద్ధికి సహకరించాలని వినతి పత్రం అందచేశారు. మున్సిపల్ కార్యాలయంలో సిబ్బంది లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, అలాగే పట్టణంలో నిరుపయోగంగా ఉన్న మున్సిపల్ పార్కులను అభివృద్ధి చేయడంతో పాటు, పట్టణం సుందరీకరణలో భాగంగా గూడూరు చెరువు వద్ద వాకింగ్ ట్రాక్, డివైడర్ల మధ్య బ్యూటిఫికేషన్ ఏర్పాటు చేసి పట్టణంలో మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. అందుకు మంత్రి నారాయణ సానుకూలంగా స్పందించారు. అనంతరం మంత్రి నారాయణను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు మోహన్, నాగార్జున, విజయ్, సాయికిరణ్, వంశీ, లతీఫ్ తదితరులు పాల్గొన్నారు.



## నేడు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను సద్వినియోగం చేసుకోండి

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ప్రతి సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించే డయల్‌యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.



తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో అక్టోబర్ 06వ తేది సోమవారం ఉదయం 10 గంటల నుండి 2 గంటల వరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం, 10.30 నుండి 11.30 గంటల వరకు డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ఫోన్ ద్వారా పిర్యాదులు చేసేవారు 0877-2227208కి కాల్ చేసి మాట్లాడవచ్చని, ఈ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా తిరుపతి ప్రజలకు కమిషనర్ ఎన్.మౌర్య తెలియజేశారు.

## కుప్పంలో కోలాహలంగా దుర్గమ్మ ఊరేగింపు

**కుప్పం, మేజర్‌న్యూస్:** శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా కుప్పం ప్రసన్న తిరుపతి





గంగమ్మ ఆలయంలో ఏర్పాటు చేసిన దుర్గాదేవి విగ్రహాన్ని కోలాహలంగా నిమజ్జనం చేశారు. 11 రోజులు పాటు నిత్య పూజలు అందుకున్న దుర్గమ్మ విగ్రహాన్ని పట్టణంలో ఊ రేగింపుగా తీసుకెళ్లి నిమజ్జనం చేశారు. అమ్మవారి విగ్రహం ఊరేగింపు సందర్భంగా ఎమ్మెల్సీ శ్రీకాంత్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, పిఎంకె ఉడా చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు, డైరెక్టర్లు జయరాం నాయుడు, పవన్ మహేష్, నరేష్, టీడీపీ నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

## వడ్డెరలను అణగదొక్కాలని చూస్తే ఉద్యమిస్తాం

**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం నియోజకవర్గంలో వడ్డెర కులస్తులను అణగదొక్కాలని చూస్తే



ఉద్యమిస్తామని వడ్డెరసంఘం అధ్యక్షులు మాధవ్ పేర్కొన్నారు. కుప్పంలో వడ్డెర ముఖ్య నేతలు ఆదివారం సమావేశమయ్యారు. నియోజకవర్గవ్యాప్తంగా సుమారు 22వేల మంది ఓటర్లు ఉన్నామ ని, త్వరలోనే భారీ సమావేశం నిర్వహిస్తామని ఆ కులస్తుల పెద్దలు సూచించారు. వడ్డెర కమ్యూనిటీ భవన నిర్మాణం కోసం లక్ష్మీపురం వద్ద స్థలం కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కుప్పం నియోజకవర్గం వడ్డెర సంఘం నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా మాతమ్మ కొలుపులో వైసీపీ నేత మధు రెడ్డి

**శ్రీకాళహస్తి రూరల్, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి మండలం గుణంజపల్లి హరిజనవాడలో మాతమ్మ కొలువును మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వయ్యాల కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. మాతమ్మ ఆలయంలో అమ్మవారికి విశేష పూజలు అభిషేకాలు నిర్వహించారు అనంతరం మాతమ్మ అమ్మవారిని గ్రామంలో ఊరేగించారు గ్రామస్తులు మాతమ్మకి



భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి మొక్కలు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమానికి శ్రీకాళహస్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ జ్ఞానంబవారి మధు రెడ్డి శ్రీకాళహస్తి పట్టణం యువజన విభాగ అధ్యక్షులు మల్లెంబాకం మునికృష్ణారెడ్డి ప్రముఖ న్యాయవాది సున్నపు లక్ష్మీపతి రెడ్డి .పుదురు సురేష్ రెడ్డి పాల్గొని మాతమ్మ అమ్మవారికి పూజలు నిర్వహించారు అనంతరం వీరికి వయ్యాల కృష్ణారెడ్డి దుస్సాలతో సత్కరించి అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు, ఈ కార్యక్రమంలో పసల కృష్ణయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

## తడ ఉత్తమ ఉపాధ్యాయుడుగా సురేంద్ర

**తడ, మేజర్‌న్యూస్:** ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ సూళ్లూరుపేట షార్ వారి ఆధ్వర్యంలో ఆదివారం సూళ్లూరుపేట ప్రభుత్వ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉత్తమ ఉపాధ్యాయులుగా తడ కండ్రిగ మోడల్




ప్రైమరీ పాఠశాల హెడ్మాస్టర్ ఎస్ సురేంద్ర కు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందజేసి దంపతులను ఘనంగా సన్మానించి జ్ఞాపకను బహువరించారు. లైన్స్ క్లబ్ ఆఫ్ సూళ్లూరుపేట సార్ అధ్యక్షులు లలిత కార్యదర్శి అరుణకుమారి కోశాధికారి జానకి సారధ్యంలో ప్రాజెక్టు చైర్మన్ వసుంధర ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ సునీల, హెడ్మాస్టర్ మృదుల, లయన్స్ క్లబ్ సభ్యులు అప్పారావు, మధుసూదన్ రెడ్డి, రాధాకృష్ణ రావు, సుంకర హరీష్,శ్రీనివాసులు, ఆదినారాయణ రెడ్డి, అంకుల్ రావు, లలిత రెడ్డి, సురేష్, రఘురాం రెడ్డి, సంగీత పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ అద్వర్యంలో ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవం

**సూళ్లూరుపేట రూరల్, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా సూళ్లూరుపేట పట్టణ ప్రాంతంలోని లయన్స్ క్లబ్ ఆఫ్ సూళ్లూరుపేట షార్ వారి అద్వర్యంలో ఆదివారం ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు, స్థానిక ప్రభుత్వ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో జరిగిన ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవం కార్యక్రమంలో భాగంగా ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించి సత్కరించారు, ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన యెంబేటి శ్రీనివాసులు, శ్రీపతి సురేంద్ర, మారం క్రిష్ణమూర్తి, నెల్లూరు భవానిని లయన్స్ క్లబ్ సభ్యులు ఘనంగా సన్మానించి సత్కరించి మెమొంటోలను అందజేశారు. లయన్స్ క్లబ్ ఆఫ్ సూళ్లూరుపేట షార్ అధ్యక్షులు లలిత, కార్యదర్శి అరుణకుమారి ,కోశాధికారి జానకి సారధ్యంలో ప్రాజెక్ట్ చైర్మన్ వసుంధర అద్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యంఇఓ సునిలా, హెడ్ మాస్టర్ మృదుల, లయన్ సభ్యులు అప్పారావు, మధుసూదన రెడ్డి, రాధాక్రిష్ణ రావు, హరీష్, శ్రీనివాసులు, ఆదినారాయణ రెడ్డి, అంకుల్ రావు, లలితా రెడ్డి, సురేష్, రఘురామి రెడ్డి, సంగీత పాల్గొన్నారు.




## తేనెటీగల దాడిలో వ్యక్తి మృతి

**శాంతిపురం, మేజర్‌న్యూస్:** దేవాలయం వద్ద పూజకు వెళ్ళిన వ్యక్తి పై తేనెటీగలు ముక్కుమ్మడిగా దాడి చేసి తీవ్రంగా గాయపడిన వ్యక్తి మృతి చెందిన సంఘటన ఆదివారం మండలంలో చోటుచేసు కుంది. స్థానికుల కథనం మేరకు మండల పరిధిలోని గుండిశెట్టిపల్లి గ్రామానికి చెందిన విశ్వనాథ రెడ్డి (గాంధీ)బంధువుల మునిదేవర కార్యక్రమానికి హాజరై దేవాలయం వద్ద ఉండగా పూజలు చేయు సందర్భంగా ధూపం ఎక్కువగా వేయడంతో పక్కనే చెట్టుపై ఉన్న తేనె పట్టు నుండి ఈగలు ఒక్కసారిగా విజృంభించి భక్తులపై ఒక్కసారిగా దాడికి దిగాయి. భక్తులు చెల్లాచెదురు కాగా ఎక్కువ ఈగలు దాడి చేసిన విశ్వనాథరెడ్డి, సురేష్‌లు తీవ్రంగా గాయపడ్డారు. బంధువులు స్పందించి గాయపడిన వ్యక్తులను హుటాహుటిగా ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. చికిత్స పొందుతూ విశ్వనాథ రెడ్డి(47) మృతి చెందాడు. గాయపడిన సురేష్(49)ను మెరుగైన చికిత్స కోసం బెంగళూరు ఆసుపత్రికి తరలించారు. గాంధీ మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.





## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు దుర్మరణం

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు దుర్మరణం పాలైన సంఘటన వెదురుకుప్పం మండలం పచ్చికాపలం సమీపంలో జరిగింది. స్థానికుల వివరాల మేరకు వెదురు కుప్పం మండలం సామిరెడ్డికండ్రిక గ్రామానికి చెందిన యుగంధర్(19) ఆదివారం సాయంత్రం పచ్చికాపలం నుండి తిరుపతికి వెళుతున్నాడు. ఇదే క్రమంలో తిరుపతి ప్రాంతానికి చెందిన దుర్గా సముద్రం సమీపంలోని వడ్డిండ్లుకు చెందిన సాయికిరణ్ (23) తిరుపతి నుండి పచ్చికాపలం వైపు వస్తూ తిరుపతి-పచ్చికాపలం రహదారిలో పచ్చికాపలం సమీపంలో రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్నాయి. దీంతో వాహనాలు నడుపుతున్న సాయికిరణ్, యుగంధర్‌లు అక్కడికక్కడే మృతి చెందారు. సాయికిరణ్ ద్విచక్ర వాహనంలో వెనుక వైపు ఉన్న తేజ (17) తీవ్రంగా గాయపడ్డాడు. గాయపడిన తేజాను తిరుపతికి తరలించారు. జరిగిన సంఘటనపై వెదురుకుప్పం ఎస్సై వెంకటసుబ్బయ్య కేసు నమోదు చేసి శవాలను శవ పరీక్ష నిమిత్తం పుత్తూరుకు తరలించి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చెప్పారు.



## కోడి పందెం రాయుళ్లు అరెస్ట్

**పెనుమూరు, మేజర్‌న్యూస్ం** కోడి పందాలు ఆడుతున్న 10 మంది కోడి పందెం రాయుళ్లు ఆదివారం పెనుమూరు పోలీసులు అరెస్టు చేశారు. ఎస్సై వెంకట నరసింహా కథనం మేరకు పెనుమూరు మండలం తిరువీరెడ్డిపల్లి పంచాయతీ పరిధిలోని ఎదలగుట్ట గ్రామసమీపంలో కొంతమంది కోడిపందాలు ఆడుతున్నారన్న సమాచారం మేరకు పెనుమూరు ఎస్సై వెంకటనరసింహా తన సిబ్బందితో కోడి పందేల స్థావరాలపై ఆకస్మిక దాడులు చేశారు. ఈ దాడుల్లో పది మంది వ్యక్తులు పారిపోవడానికి ప్రయత్నించగా వారిని పట్టుకోవడం జరిగిందని, వారిలో ఉదయ్, రామకృష్ణ, పి సురేష్, గంగాధర్ నెల్లూరు మండలం, ఎన్ సురేష్, ఈ సురేష్, చిత్తూరు, మోహన్ బాబు, రవి, కార్తీక్ పూతలపట్టు మండలం బండపల్లి, పూర్ణచంద్ర, సతీష్ పెనుమూరు పట్టుబడిన వ్యక్తులు వద్ద నుండి 4 కోడిపుంజులను, ఐదు కోడి కత్తులను స్వాధీనం చేసుకొని, రూ. 15,100జప్తు చేశారని ఎస్సై వెంకట నరసింహా తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ చట్ట వ్యతిరేక కార్యక్రమాలు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, రైటర్ మధు, మురళి, గోపి, నరసింహరాజు, డ్రైవర్ కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.



## అభివృద్ధి ఫలాలు అందుకుంటున్న ప్రజలు

**గూడూరు, మేజర్‌న్యూస్:** ఎన్డీయే ప్రభుత్వం తీసుకున్న చర్యలతో అభివృద్ధి ఫలాలు ప్రజలకు అందుబాటులోకి వస్తున్నాయని ఎంఎల్‌ఏ డాక్టర్ పాశిం సునీల్ కుమార్ పేర్కొన్నారు. ఆదివారం సాయంత్రంసూపర్ జిఎస్టీ-సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని గాంధీ పురపాలక వ్యాపార సముదాయంలో జిఎస్టీ-2తో ప్రజలకు ధరలు అందుబాటులోకి వచ్చినట్లు తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకుంటున్న చర్యలు సఫలీకృతం అవుతున్నట్లు తెలిపారు. తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు జి నరసింహ యాదవ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పేదల సంక్షేమం అభివృద్ధి కోసం కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. నాయకులతో కలసి పట్టణంలోని ముత్యాలపేట నందున్న షాపుల నందు యజమానులను కలసి తగ్గించిన జిఎస్టీ ధరలను వారికి వివరిస్తూ, ఆ రేట్ల ప్రకారమే ప్రజలకు అందించాలని జిఎస్టీ కరపత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పులిమి శ్రీనివాసులు శీలం కిరణ్ కుమార్, బిల్లు చెంచురామయ్య, ఎపి పశు గణాభివృద్ధి సంస్థ డైరెక్టర్ లీలావతి, రూరల్ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు రాజు, పట్టణ ఉపాధ్యక్షుడు మస్తాన్ నాయుడు, మట్టం శ్రావణి, గుండాల భారతి మైనారిటీ సెల్ అధ్యక్షుడు అబ్దుల్ రహీమ్, ఇజ్రాయిల్ కుమార్, చంద్రమౌళి నాయుడు, చిల్లకూరు మండల అధ్యక్షుడు రాజశేఖర్ రెడ్డి, ఎఎంసి డైరెక్టర్ సుప్రజ, పట్టాభిరెడ్డి, కోట సతీష్ యాదవ్, ప్రధాన కార్యదర్శి చిరంజీవి, దువ్వూరు వినయ్ కుమార్ రెడ్డి, మేకల కుమార్, పెద్ద సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## భక్తులతో కిటకిటలాడిన బోయకొండ

**చౌడేపల్లి రూరల్, మేజర్‌న్యూస్:** శక్తి క్షేత్రం బోయకొండ ఆలయం ఆదివారం భక్తులతో కిటకిటలాడింది. దసరాయన తొలి ఆదివారం



కావడంతో రాష్ట్రం తో పాటు కర్ణాటక, తెలంగాణ, తమిళనాడు నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. దీంతో బోయకొండ భక్తజనసంద్రమైంది. ముఖ్యంగా వాహన రాకపోకలకు తీవ్ర ఆటంకం ఏర్పడింది. కొండ కింద నుంచి ఆలయ సన్నిధానం వరకు వాహనాలు అత్యధిక సంఖ్యలో ఎక్కడికి అక్కడ నిలచిపోవడంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు భక్తుల రద్దీ కనిపించింది. క్యూలైన్లలు, దర్శనం టికెట్ కౌంటర్లు, తీర్థప్రసాదాలు దగ్గర భక్తులతో నిండిపోయాయి. ఆలయ ఈవో ఉప కమిషనర్ ఏకాంబరం భక్తులకు మౌలిక వసతులు కల్పించారు. సిబ్బంది సేవలు అందించారు.



## అక్టోబర్‌లో పద్మావతి అమ్మవారి ఆలయంలో విశేష ఉత్సవాలు

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో అక్టోబర్ నెలలో జరుగనున్న విశేష ఉత్సవాల వివరాలు ఇలా ఉన్నాయి. అక్టోబర్ 10, 17, 24, 31వ తేదీలలో శుక్రవారం సందర్భంగా నెటయంత్రం 6 గంటలకు తిరుచ్చి ఉత్సవం సందర్భంగా మాడ వీధులలో భక్తులను ఆశీర్వదించనున్న శ్రీ పద్మావతీ అమ్మవారు.



**సుందరరాజ స్వామి ఆలయంలో....** అక్టోబర్ 06న ఉత్తర భద్ర నక్షత్రం సందర్భంగా సాయంత్రం 6 గంటలకు తిరుచ్చిపై మాడ వీధులలో సుందరరాజస్వామి వారు విహరిం చి భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు.

**శ్రీ బలరామ కృష్ణ స్వామి వారి ఆలయంలో....** అక్టోబర్ 11న రోహిణి నక్షత్రం సందర్భంగా సాయంత్రం తిరుచ్చి ఉత్సవం

**శ్రీ సూర్యనారాయణ స్వామి ఆలయంలో....** అక్టోబర్ 20న హస్త నక్షత్రం సందర్భంగా సాయంత్రం 5 గంటలకు తిరుచ్చిపై భక్తులకు దర్శనం ఇవ్వనున్న శ్రీ సూర్యనారాయణ స్వామి వారు

**శ్రీనివాస స్వామి ఆలయం, తిరుచానూరు....** అక్టోబర్ 11, 18, 25 తేదీలలో శ్రీనివాస స్వామి మూలవర్లకు అభిషేకం.

**అప్పలాయగుంట శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో.....** అక్టోబరు 10, 17, 24, 31 తేదీలలో శుక్రవారం సందర్భంగా ఉదయం 7 గంటలకు అభిషేకం, వస్త్రలంకారణ సేవ. అక్టోబర్ 30వ తేదీ ఉదయం 10.30 గం.లకు కల్యాణోత్సవం అక్టోబర్ 7న ఉదయం 8 గంటలకు అష్టదళ పాదపద్మారాధన సేవ. అక్టోబర్ 8న ఉదయం 8 గంటలకు అష్టోత్తరశత కలశాభిషేకం. అక్టోబర్ 12, 19, 26 తేదీలలో శ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామివారికి అభిషేకం.

## చౌడేశ్వరీ అమ్మవారికి సారె సమర్పణ

**ఎర్రావారిపాలెం, మేజర్‌న్యూస్:** మండలంలోని చెరుకువారిపల్లి పంచాయితీ వంకమద్దివారిపల్లిలో నూతనంగా నిర్మించిన చౌడేశ్వరి దేవి ఆలయ మహా కుంబాభిషేకంకు వైఎస్ఆర్‌సీపీ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి సారె సమర్పించారు. అమ్మవారి ఆలయ కుంభాభిషేకంలో పాల్గొన్న హర్షిత్‌రెడ్డిని గ్రామపెద్దలు సాదరంగా ఆహ్వానించారు. అమ్మవారి దర్శనం చేయించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం గ్రామస్థులు హర్షిత్‌రెడ్డి మాట్లాడుతూ ఆలయం చాలా చక్కగా కట్టించారని, అమ్మవారి ఆశీస్సులతో పల్లెలన్నీ పాడిపంటలతో కళకళలాడాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవనం సాగించాలని హర్షిత్‌రెడ్డి ఆకాంక్షించారు.





ఈ కార్యక్రమంలో ఎర్రావారి పాలెం వైఎస్ఆర్సీపీ మండల కన్వీనర్ నాగార్జున రెడ్డి, తలకోన ఆలయ కమిటీ మాజీ చైర్మన్, మాజీ ఎంపీపీ రేవతి రెడ్డెప్ప రెడ్డి, వైఎస్ఆర్సీపీ నాయకులు హరినాథ రెడ్డి, బాలాజీ నాయుడు, సునీల్, సన్నీ, శ్రీనివాసులు రెడ్డి, లక్ష్మి రెడ్డి, వైఎస్సార్సీపీ కార్యకర్తలు, అమ్మవారి భక్తులు పాల్గొన్నారు.

## వైభవంగా చౌడేశ్వరి దేవి ఆలయ కుంభాభిషేకం

**ఎర్రావారి పాలెం, మేజర్‌న్యూస్:** ఎర్రావారి పల్లె మండలం, చెరుకువారి పల్లె గ్రామపంచాయతీ, వంకమద్దివారి పల్లి గ్రామంలో వెలసిన శ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారి ఆలయం నిర్మాణం పూర్తి చేసుకున్న సందర్భంగా చౌడేశ్వరి దేవి అమ్మవారి ఆలయంలో కుంభాభిషేకం అంగరంగ వైభవంగా నిర్వహించారు. కుంభాభిషేకం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను పూర్ణకుంభంతో ఆలయ అర్చకులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, మహిళలు స్వాగతం పలికారు. ఎమ్మెల్యే ఆలయ కుంభాభిషేకంలో పాల్గొని చౌడేశ్వరి దేవి అమ్మవారికి పట్టు వస్త్రాలను సమర్పించారు. ప్రత్యేక పూజలు పాల్గొని అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలను అందజేసి, ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎర్రావారి పాలెం మండలంలోని ప్రజలు ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో సంతోషంగా, పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని వేడుకోవడం జరిగిందన్నారు. చౌడేశ్వరి దేవి ఆలయ కుంభాభిషేకంకు విచ్చేసిన ఎమ్మెల్యే పులివర్తి నానికి గ్రామ పెద్దలు, గ్రామస్థులు, కూటమి ప్రభుత్వ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, అభిమానులు బాణాసంచాలు కాల్చి, డప్పుల మోతలతో ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు దేశిరెడ్డి రఘునాథ, ప్రధాన కార్యదర్శి మహేష్ నాయుడు, పార్లమెంటు కార్యదర్శి మధు, యూత్ ప్రెసిడెంట్ నిరంజన్, చిత్తూరు పార్లమెంట్ కన్వీనర్ మల్లూరి దేవి, మహిళా అధ్యక్షురాలు లక్ష్మీదేవి, ఉపాధ్యక్షురాలు శివ రాణి, మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు కుంభ నాగరాజ, రైతు కార్యదర్శి ప్రసాద్ నాయుడు, సోషల్ మీడియా కోఆర్డినేటర్ చిన్నప రెడ్డి, కేశవులు నాయుడు పాల్గొన్నారు.







జనం కోసమే
నేటి దినపత్రిక సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో చిత్తూరు జిల్లాలోని కింది మండలాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన, యువకులు విలేకరులుగా కావలెను.
పూతలపట్టు నియోజకవర్గం :
1.పూతలపట్టు
కుప్పం నియోజకవర్గం :
1. రామకుప్పం.
పలమనేరు నియోజకవర్గం :
1.గంగవరం, 2.బైరెడ్డిపల్లి
గంగాధర నెల్లూరు నియోజకవర్గం :
1.గంగాధర నెల్లూరు
సూళ్లూరుపేట నియోజకవర్గం :
1.నాయుడుపేట
కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్: 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్: 6301107116

# ఆ జ్ఞాపకాలన్నీ మధురాతి మధురం

**39 ఏళ్ల తర్వాత పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక**

**గుర్తుకొచ్చిన ఆనాటి జ్ఞాపకాలు.. ఆటపాటలతో సందడి**




**కార్వేటి నగరం (మేజర్‌న్యూస్):** ఆరు లక్షల విరాళాలతో నిర్మించిన కళావేదిక డైట్‌కు అంకితం వారంతా ఒకే కళాశాలలో చదువుకున్నారు చదువు పూర్తవ్వగానే ఎవరికి వారే ఉపాధ్యాయులుగా వెళ్లిపోయారు ఎవరు ఏ పాఠశాలలో పనిచేస్తున్నారు ఎవరు ఎక్కడ స్థిరపడ్డారు ఎవరికి తెలియదు ఎక్కడో ఒకరో ఎందరో అప్పుడప్పుడు కలుసుకొని మాట్లాడుకునేవారు ఇతర మిత్రుల గురించి మాకు చేసుకునేవారు తప్ప పెద్దగా పరిచయాలు లేనివారుగా మారిపోయారు ఇంతలో ఒక ఫోన్ కాల్ తమ టిటిసి కళాశాల జ్ఞాపకాలను గుర్తుతెచ్చింది మనం కలిసి చదువుకున్న డైట్ కళాశాలలో అప్పటి స్నేహితులతో మళ్ళీ అపూర్వ కలయికకు శ్రీకారం చుడు తున్నాం అన్న మాటలు వారందరినీ ఒకటి చేశాయి అనంతపురం కర్నూలు నెల్లూరు కడప చిత్తూరు జిల్లాలో ఎక్కడెక్కడో ఉన్న వారందరినీ ఒకటిగా చేసింది 39ఏళ్ల తర్వాత మళ్లీ డైట్‌లో విద్యార్థులుగా మారిపోయారు ఆంధ్రప్రదేశ్‌లోనే ఆదర్శ డైట్‌గా పేరొందిన జిల్లా విద్యా శిక్షణ సంస్థలో 1985 86 విద్యా సంవత్సరంలో టీచర్ ట్రైనింగ్ కోర్సు చదివిన విద్యార్థులు ఆదివారం డైట్ కళాశాలలో అపూర్వ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు అప్పట్లో నూరు మంది విద్యార్థులు కలిసి ఒక సంవత్సరం పాటు టిటిసి చదువుకున్నారు వీరిని ఇన్నేళ్ల తర్వాత ఒకటి చేయాలని ఉద్దేశంతో కార్వేటి నగరానికి చెందిన ఆ బ్యాచ్ విద్యార్థులు గాజుల నాగేశ్వరరావు శేఖర్ ఆనంద్ మురుగన్‌లు స్నేహితుల వివరాలను సేకరించి అపూర్వ కలయిక ప్రయత్నంలో విజయం సాధించారు 39 సంవత్సరాల అనంతరం డైట్ కళాశాలలో కలుసుకోవడంతో వారి ఆనందానికి ఆమధుడు లేవు. వయసు మీరినా ఆటపాటలతో సందడి చేశారు. అలాగే తమకు విద్యాబోధనలు అందించి మృతి చెందిన గురువులకు తమతో చదువుకొని అకాల మరణం పొందిన మిత్రులకు శ్రద్ధాంజలి ఘటించారు. జ్ఞాపకాలు పంచుకున్నాం బి.నరసింహులు ఎస్బిఐ చీఫ్ మేనేజర్ మదనపల్లి ఎప్పుడు కొట్టుకుంటూ పెట్టుకుంటూ సరదాగా ఒకరిపై ఒకరు జాడీలు చెప్పు కుంటూ గడిపిన కళాశాల జ్ఞాపకాలు మళ్లీ గుర్తుకు తెచ్చుకున్నాం మా జీవన పోరాటం కుటుంబ ఆరోగ్య విషయాలను ఒకరికొకరు పంచుకున్నాం ఆనందాన్ని జ్ఞాపకాలను పంచుకుంటుంటే చెప్పలేని అనుభూతికి లోనయ్యాం ఇదో కొత్త అనుభూతి గాజుల నాగేశ్వరరావు ఉపాధ్యాయ వాణి ప్రధాన సంపాదకులు కార్వేటినగరం ఇది మా జీవితాల్లో కొత్త అనుభూతి అనుబంధంగా మిగిలిపోతుంది. ఎప్పుడో నాలుగు దశాబ్దాల క్రితం బయట కళాశాలలో టిటిసి శిక్షణ పొంది ఎవరి దారిలో వారు వెళ్లిపోయిన మేము ఇలా ఇ న్నాళ్ళ తరువాత ఒకటి కావడం చాలా సంతోషంగా ఉంది వయసు మీరి మనవళ్ళు మనుమరాళ్ళు తో ఆడుకునే సమయంలో మళ్లీ మేము కలుసుకొని ఆనాటి జ్ఞాపకాలను నెమరు వేసుకోవడం, మిత్రులు పాటలతో సందడి చేయడం ఎంతో అమూల్యమైన ఆనందాన్ని మిగిల్చింది.



# డిసెంబర్ 28న బహుజన ఉద్యోగస్తుల ఆత్మీయ సమ్మేళనం

**చింతమాకుల పుణ్యమూర్తి**

**తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్:** ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఉమ్మడి చిత్తూరు జిల్లా వారి ఆధ్వర్యంలో డిసెంబర్ 28వ తేదీ ఆదివారం రేణిగుంట మండలంలోని తూకివాకం గ్రామ సమీపంలో ఉన్న జీవ గ్రామం కెఆర్సి కళాశాల మైదానంలో బహుజన ఉద్యోగస్తుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించినట్టు ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చింతమాకుల పుణ్యమూర్తి తెలియజేశారు. ఈ మేరకు ఆదివారం స్థానిక ప్రెస్ క్లబ్ నందు ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో సంఘం ప్రతినిధులతో కలిసి కార్యక్రమం తాలూకు కరపత్రాన్ని విడుదల చేశారు. అనంతరం పుణ్యమూర్తి మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగాలను కల్పించుట, ప్రైవేటీకరణను వ్యతిరేకించుట, రిజర్వేషన్లు పెంచాలని, అణచివేత, దాడులను అకృత్యాలపై ఎదుర్కొనుట, ప్రభుత్వపరమైన చట్టాలను పరిస్థితులపై పోరాటం బహుజన జీవన రంగాల భద్రత కొరకు, భవిష్యత్తు కార్యాచరణ కొరకు ఈ సదస్సు ఏర్పాటుచేయడం జరుగుతోందని ఆయన వివరించారు. సదస్సు 28వ తేదీ ఆదివారం ఉదయం 9:30 నుండి సాయంత్రం 5:30 వరకు నిర్వహించనున్నామన్నారు. హాజరైన ప్రతినిధులకు భోజన వసతిని కల్పించినట్లు తెలిపారు. ఈ సదస్సులో దళిత బహు జనులందరూ పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పుణ్యమూర్తి పిలుపునిచ్చారు. సమావేశంలో ప్రకాష్, సుబ్రమణ్యం, మహేష్, మునీశ్వర్ గౌడ్, పరంధామ, భాస్కర్ పాల్గొన్నారు.

# పలమనేరు పరిరక్షణ సమితికి జిల్లా స్థాయి ఉత్తమ ఎన్జీఓ అవార్డు

**హర్షం వ్యక్తం చేసిన పిపిఎస్**

**పలమనేరు మేజర్‌న్యూస్:** చిత్తూరు నాగయ్య కళాక్షేత్రంలో జరిగే కార్యక్రమంలో ప్రభుత్వం



తరపున చిత్తూరు జిల్లా, పలమనేరు పట్టణంలో పారిశుద్ధ్యం, పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా విశేష సేవలు అందిస్తున్న పలమనేరు పరిరక్షణ సమితి (పిపిఎస్) ప్రతిష్టాత్మక స్వచ్ఛ ఆంధ్ర అవార్డు-2025కు జిల్లా స్థాయిలో ఎంపికైనట్లు పిపిఎస్‌కు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, ఐ ఎ ఎస్ ఆహ్వానం పంపారు. పారిశుద్ధ్యం, పర్యావరణ పరిరక్షణ, ప్రజా ఉద్యమాలు, మన ఇలు-మన చెట్టు, మట్టి వినాయక విగ్రహాల ప్రోత్సాహం, పార్కుల పునరుద్ధరణ, శానిటరీ వర్కర్ల ప్రోత్సాహం, కార్తీక వనభోజనాలు వంటి పలు కార్యక్రమాలు చేపట్టినందుకు ఈ అవార్డు పిపిఎస్,కు లభించింది. పిపిఎస్ అధ్యక్షుడు టి.ఎల్.నరసింహులు, గౌరవ అధ్యక్షుడు ఆనంద బాబు, కార్యదర్శి నారాయణ మాట్లాడుతూ ఈ అవార్డును పలమనేరు ప్రజలకు అంకితమిస్తున్నామన్నారు. పలమనేరు ప్రజల మద్దతు, పిపిఎస్, కార్యవర్గం సభ్యుల సమష్టి కృషికి దక్కిన గౌరవమని పేర్కొన్నారు. పి పి ఎస్ ప్రభుత్వానికి, పలమనేరు ప్రజానీకానికి, పి పి ఎస్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సుబ్రమణ్యం పిళ్ళై, శ్రీపురం సీతారామయ్య, విజయకుమార్, పొన్ముడీ, రామచంద్ర, దొరస్వామి, సన్నీరాజు, పిపిఎస్ కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# దళితుల మనోభావాలు దెబ్బతీస్తే ఊరుకునేది లేదు

**ఐడిజెఎన్ జిల్లా అధ్యక్షులు కిరణ్ కుమార్**



**దొరవారిసత్రం, మేజర్‌న్యూస్:** దళిత నియోజకవర్గంలో దళితుల మనోభావాలు దెబ్బతీ సేట్లు ప్రవర్తిస్తే ఎంతటి వారినైనా వదిలిపెట్టేది లేదంటూ ఆదివారం ఐడిజేఎన్ తిరుపతి జిల్లా అధ్యక్షులు డి.కిరణ్ కుమార్ గలమెత్తారు. నియోజకవర్గంలో అగ్రవర్గాల ఆకృత్యాలను అడ్డుకునేందుకు దళిత వర్గాలు సంసిద్ధంగా ఉన్నాయని హెచ్చరించారు. ఉన్నత వర్గాలు ఆలయ ప్రవేశం లేదని దళితులపై విధించిన బహిష్కరణపై ఆయన ఆ గ్రామాన్ని సందర్శించారు. దొరవారిసత్రం మండలం పాలెంపాడు గ్రామంలో కోరిందమ్మ ఆలయం ఉంది. అదే గ్రామ దళితవాడకి చెందిన జమ్మలప్రభాకర్ తమ మొక్కు తీర్చుకు నేందుకు ఆలయం వద్దకు బంధువులతో కలిసి పొంగలిపెట్టేందుకు వెళ్ళరు. అయితే అదే గ్రామానికి చెందిన అగ్ర వర్గాలు దళితులకు ఆలయం ప్రవేశం లేదంటూ మీరు తెచ్చిన కుంభం ఆలయానికి వెలుపలపోసి ఆలయంలోకి ప్రవేశించకుండా అక్కడే పూజలు నిర్వహించి వెళ్లిపోవాలని ఆలయ పూజారి వద్దనుండి హుంకుం జారీ చేపించారు. దీంతో విషయం తెలుసుకున్న ఇంటర్నేషనల్ దళిత జర్నలిస్ట్ నెట్వర్క్ తిరుపతిజిల్లా అధ్యక్షులు కిరణ్ కుమార్ గ్రామానికి చేరుకునిఆయన నిరసన గల వ్యక్తం చేశారు. హిందువులు మతం మారవద్దు అంటూ ప్రచారం చేస్తున్న హైందవ వాదులు ఇటువంటి ఆకృత్యాలను అడ్డుకోవాలని హితువు పలికారు. ఎవరైనా దళితుల మనోభావాలను దెబ్బతీసేటట్లు ప్రవర్తిస్తే ఊరుకోబోమని హెచ్చరించారు. రాజ్యాంగం తమకు ఇచ్చిన హక్కును అడ్డుకునేందుకు మీరెవరు అంటూ ప్రశ్నించారు. తక్షణమే జిల్లా అధికారులు కల్పించుకొని దళితుల ఆలయ ప్రవేశం చేపించేలా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈయన వెంట ఐడిజేఎన్ సభ్యులు మునిరాజ, కిషోర్, నవీన్‌కుమార్ ప్రసాద్, హరి, కిషోర్, దళిత నాయకులు పాల్గొన్నారు.

# భాస్కర్ పార్థివ దేహానికి నివాళులు

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని వనమల దీన్ని పంచాయతీ బసినేపల్లి గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు భాస్కర్ ఆకస్మికంగా మృతి చెందాడని తెలుసుకొని ఆదివారం టిడిపి మండల అధ్యక్షులు మాధవరెడ్డి బసినేపల్లి గ్రామానికి వెళ్లి భాస్కర్ పార్థివ దేహానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులు ను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఫైవ్ మ్యాన్ కమిటీ సభ్యులు సివి రెడ్డి, పోలీసు గిరి, శ్రీకాంత్, జనసేన జిల్లా పోగ్రామ్స్ కమిటీ కార్యదర్శి చైతన్య రాయల్, కో యూనిట్ ఇంచార్జి మణి, కో క్లస్టర్ హరి, మహేంద్ర రాయల్ పాల్గొన్నారు.



# మంత్రి గారూ.... మా సమస్యలను పరిష్కరించండి

**గూడూరు, మేజర్‌న్యూస్:** పురపాలక సంఘాల్లో కార్మికుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కార్యాలయానికి మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణకు నాయకులు విజ్ఞప్తి చేశారు. ఆదివారం అమృత్ పథకం క్రింద అభివృద్ధి పనులకు, ఆయా నియోజకవర్గ శాసనసభ్యులతో మరియు మున్సిపల్ కమిషనర్లు చర్చలు అనంతరం ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సి.ఐ.టి.యు) అనుబంధం గూడూరు పట్టణ మున్సిపల్ కార్మికుల కమిటీ నాయకుల




ఆధ్వర్యంలో మంత్రి పొంగూరు నారాయణను మున్సిపల్ కార్మికులు తమ సమస్యలపై కలవడం జరిగింది. 12వ పి. ఆర్.సి కమిటీ నియామకం మున్సిపల్ కార్మికులందరికీ జీతాలు పెంచాలి, మున్సిపల్ పారిశుద్ధ్య, ఇంజనీరింగ్ కార్మికులందరికీ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేయాలి, చనిపోయిన కార్మికుల స్థానంలో వారి కుటుంబంలో ఒకరికి పని కల్పించాలని కోరారు. వయోపరిమితి 62 ఏళ్లకు పెంచాలని, సమ్మె కాలపు జీతం చెల్లించాలని ,గత ప్రభుత్వంలో జరిగిన సమ్మెలో భాగంగా ఒప్పుకున్న ఒప్పందాల జీవోలు ను ఇవ్వాలని, తమ న్యాయపరమైన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రం అంద జేయడం జరిగింది. దీనిపై మంత్రి స్పందిస్తూ పై విషయమై సిఎం దృష్టికి తీసుకెళ్తామని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ధారా కోటేశ్వరరావు, గూడూరు పట్టణ కార్యదర్శి భూలోక మురళి, గూడూరు ప్రాంతీయ కార్యదర్శి జోగి శివకుమార్, సి.ఐ.టి.యు గూడూరు పట్టణ ప్రధాన కార్యదర్శి బి.వి. రమణయ్య, అడపాల ప్రసాద్ ఏంబేటి చంద్రయ్య, ఎన్. వెంకటరమణ, బాలాజి, గిరి, వాసుదేవ్ పాల్గొన్నారు.